
ముఖ్యమంత్రి సభను విజయవంతం చేయాలి




మంత్రి సత్యవతి రాథోడ్ 16లో..

వరంగల్ వార్త

వరంగల్ అర్బన్, రూరల్, మహబూబాబాద్, జయశంకర్, జనగామ,ములుగు

గురువారం 26, అక్టోబర్ 2023 16పేజీలు

# బడిలోనూ బతుకమ్మ







## తెలుగు పాఠ్యపుస్తకాల్లో పండగ విశిష్టతపై విద్యార్థులకు బోధన



ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్:

తెలంగాణ పేరు చెప్పగానే గుర్తుకువచ్చే పండుగ బతుకమ్మ. ప్రపంచంలోనే అరుదైన పూల జాతర... బతుకమ్మ సందడి ప్రారంభమైంది.తెలంగాణ పండుగగా గుర్తింపు పొందిన ఈ పండగకు ఎంతో ప్రాముఖ్యత ఉంది.. పూర్తిగా ప్రకృతిని ఆరాధిస్తూ సంప్రదాయ బద్ధంగా ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి మొదలుకొని తొమ్మిది రోజుల పాటు తెలంగాణలోనే నిర్వహించే పండగ ఇది... చిన్నా.. పెద్దా తేడా లేకుండా సందడి చేసే పండగ. ప్రపంచంలోనే పెద్ద పండగగా గుర్తింపు పొందింది. విద్యార్థి దశ నుంచే పండగ విశిష్టత.సంస్కృతి, సంప్రదాయాన్ని తెలియజేసేలా వివిధ పాఠ్యాంశాల్లో వీటిని ఎంతో చక్కగా వివరించారు.

16లో..

2వ పేజీలో...

## ఎన్నికల కంట్రోల్ రూంను తనిఖీ చేసిన కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిణి పి.ప్రావీణ్య



16లో..

పోచమ్మ మైదాన్,, ప్రభాతవార్త

కలెక్టరేట్‌లోని ఎన్నికల కంట్రోల్ రూమ్‌ను కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిణి పి.ప్రావీణ్య బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కంట్రోల్ రూమ్‌కు వచ్చే ఫిర్యాదులను, చేపడుతున్న చర్యలను పరిశీలించారు. సివిజల్ యాప్, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా వస్తున్న ఫిర్యాదులు, పరిష్కార వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు సి విజిల్ యాప్ ద్వారా 23 ఫిర్యాదుల రాగా పరిష్కరించినట్టు, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా 77 కాల్స్ వచ్చినట్టు అధికారులు కలెక్టర్‌కు



16లో..

## పోలింగ్ విధులకు సిబ్బంది నియామకాన్ని వేగవంతం చేయాలి

మహబూబాబాద్, ప్రభాతవార్త:

ఎన్నికల పోలింగ్ విధులకు సిబ్బంది నియామక ప్రక్రియను వేగవంతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అధనపు కలెక్టర్ డేవిడ్‌తో కలసి మాట్లాడుతూ.. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా ఎన్నికల మానవ వనరుల నోడల్ అధికారులు ఇప్పటికే అన్నిశాఖలకు ఉద్యోగ, ఉపాధ్యాయుల వివరాలు ఇవ్వాల్సిందిగా ప్రత్యేకంగా రూపొందించిన నమూనా పత్రం జారీ చేయగా అన్ని విభాగాలలో సమాచార సేకరణ ప్రక్రియతో కూడిన నివేదికను జిల్లా కలెక్టర్



## ధాన్యం కొనుగోలుకు సర్వం సిద్ధం

**కేంద్రాల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు : జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

వానాకాలం 2023-24 సీజన్‌లో ధాన్యం కొనుగోలుకు సర్వం సిద్ధంగా ఉందని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై తీసుకోవాల్సిన చర్యల గురించి అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్‌తో కలిసి సంబంధిత సిబ్బందికి శిక్షణ తరగతుల కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా కలెక్టర్ శివలింగయ్య మాట్లాడుతూ వానాకాలం 2023-24 సీజన్‌లో వ్యవసాయ శాఖ అంచనా ప్రకారం జిల్లాలో 2లక్షల 30వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు సిద్ధంగా

# బడిలోనూ బతుకమ్మ

మొదటి పేజీ తరువాయి

పూర్వం చోళరాజు ధర్మాంగదుడు దక్షిణ భారతదేశాన్ని పాలించేవారు. ఆయనకు నూరుగురు కుమారులు. యుద్ధంలో వీరంతా చనిపోయారు. అప్పటి నుంచి చాలా ఏళ్ల వరకు సంతానం కలుగలేదు. ఎన్నో పూజలు చేయడంతో ఆయన భార్య దైవ స్వరూపమైన లక్ష్మీదేవి అనుగ్రహముతో ఆడపిల్లకు జన్మనిచ్చింది. ఆ పాప ఎన్నో ప్రమాదాల నుంచి బయటపడింది. దీనితో తమ కూతురికి 'బతుకమ్మ' అని పేరు పెట్టారు. ఆ అమ్మాయే బతుకమ్మగా పూజలందుకుంటుంది. అప్పటి నుంచి తెలంగాణ రాష్ట్రంలో బతుకమ్మను పండుగను మహిళలు భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారని పాఠంలో వివరించారు. బతుకమ్మ పాటల్లో దాగి ఉన్న పరమార్థం బతుకమ్మ... బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో.. అంటూ మహిళలు పాటలు పాడుతూ బతుకమ్మ ఆడతారు. ప్రతీ పాటలోనూ గౌరమ్మనే ఆరాధిస్తూ పాడటం పాటలో పరమార్థంగా చెబుతారు. ఒక్కేసి పువ్వేసి చందమామా.. ఒక్క జామాయే చందమామా... ఇలా ఏపాట పాడినా పరమార్థం ఒక్కటే.. ముఖ్యంగా పాటల్లో ఇలా ఆడబిడ్డల జీవితాలు, వారు పడే కష్టాలు, ఎదుర్కొనే సమస్యలను ఎనిమిదో తరగతి తెలుగు పుస్తకంలో జానపద గేయాలు పాఠంలో వివరించారు. తెలంగాణ ఉద్యమంలో బతుకమ్మ పాటలు ఆటలేని సమావేశం లేదంట అతిశయోక్తి కాదు బతుకమ్మ ఆటపాటలతో ఉద్యమం ఒక పోరాటమైంది. ఇందులో స్త్రీలను భాగస్వామ్యం చేసిందో వివరించారు.పర్యావరణాన్ని కాపాడుతుంది ప్రకృతితో ముడిపడిన పండుగ. పూలనే దేవుడిగా కొలవడం, కష్టాలనే పాటలుగా పాడుకోవడం తెలంగాణలో మాత్రమే ఉంది. మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకునే ఈ పండుగకు తెలంగాణలో ఎక్కడ గుడి కనిపించదు. ఎవరికి బతకమ్మ అనే పేరు పెట్టుకోరు. బతుకమ్మను పేర్చడానికి వాడే ఆకులు, పూలలో ఔషధ గుణాలు కలిగి ఉంటాయి. వీటిని చెరువులో కలపడం వల్ల ఆ నీరు శుద్ధి జరుగుతుందని వర్ణించారు.తొమ్మిది రోజులు... తీరొక్క బతుకమ్మ తొమ్మిది రోజులపాటు ఏయే పేర్లతో బతుకమ్మ పండుగను జరుపుకుంటారు. మొదటిరోజు ఎంగిలిపూల బతుకమ్మ, రెండో రోజు అటుకుల బతుకమ్మ, మూడో రోజు ముద్దపప్పు బతుకమ్మ, నాలుగో రోజు నానబియ్యం, ఐదో రోజు అట్లబతుకమ్మ, ఆరో రోజు అలకల బతుకమ్మ, ఏడో రోజు వేపకాయల బతుకమ్మ, ఎనిమిదో రోజు వెన్నముద్దల బతుకమ్మ, తొమ్మిదో రోజు సద్దుల బతుకమ్మ జరుపుకుంటారు. ఇందులో చివరి రోజు జరుపుకునే సద్దుల బతుకమ్మను ప్రత్యేకంగా పేర్కొన్నారు. వీధుల్లోని కూడళ్లలో మహిళలు బతుకమ్మలను పెట్టి పద్ధతి ప్రకారంగా చప్పట్లు కొడుతూ చుట్టూ తిరుగుతూ లయబద్దంగా పాడి ఆడుతుంటే చిన్నారులు మధ్యలో కూర్చుంటారు. బతుకమ్మ ఆడిన తర్వాత బతుకమ్మలను నెత్తిపై పెట్టుకొని డప్పుచప్పుళ్లతో ఊరేగింపుగా వెళ్లి దగ్గరలోని చెరువులు, కాల్వలు, వాగుల్లో నిమజ్జనం చేస్తారు. అక్కడ తమ వెంట తెచ్చుకున్న ప్రసాదాలు మల్లిద ముద్దలు వంటి పిండి పదార్థాలను వాయనంగా ఇచ్చుకుంటూ తమ అనుబంధాన్ని ఎలా పంచుకుంటారో ఈ పాఠంలో వివరించారు.

# కాంగ్రెస్, బిజెపిల నుండి బిఆర్ఎస్‌లో చేరిక

- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి



రాయపర్తి, అక్టోబర్ 25, ప్రభాతవార్త

మండలంలోని కాట్రపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్, బిజెపి పార్టీ యూత్ నాయకులు మండల సతీష్, మండల నరేష్, చిట్యాల సాయి కృష్ణ, రాహుల్, కే.ప్రశాంత్, బండారి వంశీ, సురేష్, బురహాన్‌పల్లి గ్రామానికి చెందిన కౌడిన్య యువజన సంఘం అధ్యక్షుడు బండ్లగుడ బాలరాజు, ఉపాధ్యక్షుడు తాళ్లపల్లి రవి, కార్యదర్శి దంతురి రాజులతో పాటు సుమారు 60 యూత్ నాయకులు రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సమక్షంలో బుదవారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి మంత్రి గులాబీ కండువాలు కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి పార్టీలో కొత్తగా చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల పార్టీ ఇంచార్జి గుడిపూడి గోపాల్‌రావు, సర్పంచ్ బోనగిరి ఎల్లయ్య, మండల యూత్ నాయకులు కార్దూరి రత్నాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధులను పకడ్బందీగా నిర్వహించాలి

- వాల్ రైటింగ్, పోస్టర్లు, బ్యానర్‌లు తొలగించాలి
- ప్రతిరోజు అంటెండెన్స్‌ను ఆర్వోలు పరిశీలించాలి
- చెక్ పోస్టులలో సెలవులతో సంబంధం లేకుండా 24/7 విధులు నిర్వహించాలి
- ఎఫ్ఎస్‌టీ,వీఎస్‌టీ బృంద వాహనాలకు జీపీఎస్ ఏర్పాటు
- జిల్లా ఎన్నికల అధికారి డా.బి.గోపి

**కరీంనగర్, ప్రభాతవార్త :** జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా ఏర్పాటు చేసిన బృందాలన్ని పకడ్బందీగా విధులు నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి డా.బి.గోపి అన్నారు. ఎన్నికల విధులు, బాధ్యతలపై రిటర్నింగ్ అధికారులు, తహసిల్దార్‌లు, ఎఫ్.ఎస్.టి, వి.ఎస్.టీ,ఎంపీడీవోలతో సీపీతో కలిసి ఆయన బుధవారం టెలికాన్ఫరెన్స్ మాట్లాడుతూ .. అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలు జరగకుండా పటిష్ఠ చర్యలు తీసుకునే క్రమంలో జిల్లాలో ఎన్నికల విదులకు కేటాయించిన సిబ్బంది అందరూ విధులకు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ మొదలగు ప్రభుత్వ పరమైన కార్యక్రమాలలో రాజకీయ పార్టీల ప్రమేయం లేకుండా అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. పండుగలు, ఇతర కార్యక్రమాలకు సంబంధించి శుభాకాంక్షలు తెలియజేస్తూ రాజకీయ పార్టీల ప్రతినిధులెవ్వరూ వాల్ రైటింగ్, పోస్టర్‌లు, బ్యానర్‌లను ఏర్పాటు చేయకుండా చూడాలన్నారు. ఇది వరకు ఏర్పాటు చేసిన బ్యానర్‌లను వెంటనే తొలగించాలని, నియోజకవర్గాల వారీగా మీ పరిధిలో ఏమైనా అనుమతి లేని పోస్టర్లు ఏర్పాటు చేస్తున్నట్లుగా భావించినట్లు అయితే వాటిని సుమోటోగా స్వీకరించి ఎన్నికల ప్రవర్తన నియమావళి మేరకు చర్యలు తీసుకోవాలన్నారు. సర్వే లైన్ బృందాలు, చెక్‌పోస్టులలో సీసీ టీవీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రిటర్నింగ్ అధికారులందరూ చెక్‌పోస్టులతో పాటు ఏర్పాటు చేసిన బృందాల పనితీరును ఆకస్మికంగా తనిఖీ చేయాలన్నారు. కేటాయించిన సిబ్బందికి అటెండెన్స్, మూవ్ మెంట్ రిజిష్టర్‌లను పరిశీలించాలని తెలిపారు. జిల్లా నుండి కూడా నియోజకవర్గాల పనితీరును పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులు సెలవులతో సంబంధం లేకుండా 24/7 తనిఖీలు చేపట్టాలని, విధులపై నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై ఎన్నికల ప్రవర్తన నియమావళి మేరకు కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. సిబ్బంది అందరూ విధిగా బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలన్నారు. రిటర్నింగ్ అధికారులు ప్రతిరోజు నివేదికలను పంపించాలన్నారు. క్షేత్రస్థాయిలో వచ్చే ప్రతి ఫిర్యాదులపై తక్షణం స్పందిస్తూ ఎన్నికల నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలన్నారు. ముందస్తు అనుమతి లేకుండా ఎవ్వరూ వారి విధులను వదిలి వెళ్ళకూడదన్నారు. రిటర్నింగ్ అధికారులు జారీ చేసే అనుమతులకు సంబంధించిన వివరాలను వాట్సాప్ గ్రూప్‌ల ద్వారా తెలియజేయాలన్నారు. జారీ చేసిన అనుమతులకు మించి వాహనాలను వాడకుండా చూడాలని, సభలు, సమావేశాల వివరాలు ఖచ్చితంగా బృందాలు వీడియో రికార్డు చేయించాలన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది అందరికి ఐడీ కార్డులను జారీ చేయాలని, వీడియో గ్రాఫర్‌లు ఉండేలా చూసుకోవాలన్నారు. అవసరం మేరకు అదనపు సిబ్బందిని కూడా నియమించడం జరుగుతుందని తెలిపారు. ఎఫ్ఎస్‌టీ, వీఎస్‌టీ బృందాల వాహనాలకు జీపీఎస్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కేంద్రం నుండి వాహనాల కదలికలను పరిశీలించడం జరుగుతుందన్నారు.

# జిడికె 2వ గనిని సందర్శించిన జిఎం

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని జిడికె 2వ గనిలోని 4వ సీమ్ 4ఎస్/16 ప్యానెల్‌ను సింగరేణి ఆర్జీ 1 జిఎం చింతల శ్రీనివాస్ గని అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ప్యానల్‌కు సంబంధించి రక్షణ సూచనలు ఇవ్వడంతోపాటు ఉత్పత్తి, ఉత్పాదకతపై చర్చించారు. అదేవిధంగా భవిష్యత్‌లో గనికి సంబంధించి ఉత్పత్తి, ఉత్పాదకత, రక్షణకు సంబంధించి తీసుకోవాల్సిన అంశాలను సూచించారు. జిడికె 2, 2ఎ గనికి నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించడానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని, ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా రక్షణతో విధులు నిర్వహించాలని సూచించారు. జిఎంతోపాటు ఏజంట్ చంద్రశేఖర్, కాలరీ మేనేజర్ జె.తిరుపతి, సేఫ్టీ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, సెక్షన్ ఇన్‌ఛార్జి మాధవ రెడ్డి, సర్వే ఆఫీసర్ దామోదర్, ఇతర అధికారులున్నారు.

# రైతన్నల కష్టాలు తీర్చే ఏకైక పార్టీ బిఎస్‌పి

**ఓదెల,ప్రభాతవార్త:** ఓదెల మండలం మడక గ్రామంలో నేడు 61వ రోజు మన ఊరు మన ఉష కార్యక్రమంలో భాగంగా బీఎస్పీ పెద్దపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష హాజరై ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి ఏనుగు గుర్తుకు ఓటు వేయాలని బిఆర్ఎస్,కాంగ్రెస్,బిజెపి ప్రభుత్వాలు ప్రభుత్వాలు చేస్తున్న దోపిడీని ప్రజలకు వివరిస్తూ బీఎస్పీ అధికారంలోకి వస్తే అందించే సంక్షేమ పథకాల గురించి ప్రజలకు తెలియజేశారు. అనంతరం దాసరి ఉష మాట్లాడుతూ బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ మొన్న విడుదల చేసిన మేనిఫెస్టో బహుజన్ రైతు భరోసా గురించి వివరించినారు వరి పంటకు రూ.3000,మద్దతు ధర 100 శాతం పంట కొనుగోలు చేయడం చిరుధాన్యాలకు మద్దతు ధర.రైతన్నల కోసం ఉచిత ఎరువుల పంపిణీ,విత్తనాలు,వ్యవసాయ బోర్లు, పరదాలు, వ్యవసాయ యంత్రాంగంపై 80 శాతం కిరాయి రాయితీ,ఎకరానికి రూ.10000 పంట నష్టానికి 25వేల పరిహారం అందజేత,రెండు లక్షల వరకు వడ్డీలేని రుణాలు,ఐదు లక్షల వరకు స్వల్ప వడ్డీతో రుణాలు ఇస్తామని బీఎస్పీ మేనిఫెస్టోలో పెట్టుమని,కేవలం బహుజన్ సమాజ్ పార్టీ మాత్రమే రైతులకు వెన్నంటి ఉండి రైతుల కష్టాలు తీర్చే ఏకైక పార్టీ అని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఓదెల మండల ఉపాధ్యక్షులు బోయ సది,మండల ప్రధాన కార్యదర్శి బండ నిఖిల్ కుమార్ యాదవ్, మండల కోశాధికారి ఎండి మెయిన్,కార్యదర్శి ఆరెల్లి వెంకటేష్,ఓదెల మండల నాయకులు బీరం రవి,పిట్టల శివ,కాసర్ల శ్రీనివాస్,మొండెత్తుల సతీష్,స్థానిక గ్రామ బీఎస్పీ నాయకులు తుడి సంపత్,అంబాటి కరుణాకర్‌రెడ్డి, రాజయ్య,బండారి సురేష్, పాల్గొన్నారు.

# ప్రజలందరూ నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

సివిజిల్ యాప్ ద్వారా ఫిర్యాదులు చేయవచ్చు : ఎస్పీ గౌష్ ఆలం

ఏటూర్‌నాగారం, అక్టోబర్ 25, ప్రభాతవార్త:

ప్రజలందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని ములుగు జిల్లా ఎస్పి గౌష్ ఆలం అన్నారు.మండల కేంద్రంలో బుధవారం పోలీసుల ఆధ్వర్యంలో క్రాస్ రోడ్డు నుండి బస్టాండ్ సెంటర్ వరకు ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్పీ గౌష్ ఆలం మాట్లాడుతూ త్వరలో నవంబర్ 30న జరగనున్న ఎన్నికల్లో ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు, ప్రజలందరూ స్వేచ్ఛాయుత, శాంతియుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుకునేందుకు సహకరించాలన్నారు.




ఎన్నికల ప్రవర్తన నియమావళిపై ఫిర్యాదులన సివిజిల్‌యాప్ ద్వారా ఫిర్యాదుల చేయవచ్చన్నారు. అధికారులు క్షేత్ర స్థాయిలో ఫిర్యాదులపై చర్యలు చేపడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పి సంకీర్త్, సీఐ రాజు, ఎస్ఐ కృష్ణ ప్రసాద్, సిఆర్‌పిఎఫ్, సివిల్ సిబ్బంది పాల్గొన్నారు.

# వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలి..

విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

నూతన జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్

మహముత్తారం పిహెచ్‌సిని పరిశీలించిన డిఎంఅండ్‌హెచ్ఓ

మహముత్తారం, అక్టోబర్ 25, ప్రభాతవార్త

మహముత్తారం ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్రంను బుధవారం జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ మధుసూదన్ పరిశీలించారు. మొదటి సారిగా జిల్లా అధికారి రావడంతో సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం వారు రికార్డులను పరిశీలించారు. పిహెచ్‌సిని తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో డాక్టర్ సందీప్, సిహెచ్ఓ విద్యాసాగర్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# అండర్ గ్రౌండ్ డ్రైనేజి నిర్మిస్తాం

**జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త :** జగిత్యాలలో అండర్ గ్రౌండ్ డ్రైనేజి నిర్మిస్తామని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ పేర్కొన్నారు.32వ వార్డులో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించిన ఎమ్మెల్యే తిలకం దిద్ది మండల హారతులతో స్వాగతం పలికిన వార్డు ప్రజలు. మొదటిసారి ఎమ్మెల్యేగా గెలిచి చాలా సమస్యలు పరిష్కరించి జగిత్యాలను అభివృద్ధి చేసిన,మరోసారి అవకాశం ఇవ్వండి.జగిత్యాలలో డ్రైనేజి సమస్య లేకుండా చూస్తానని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ అన్నారు. జగిత్యాలలో ఏ వార్డులో,ఏ గల్లీలో చూసిన ప్రధానంగా డ్రైనేజి సమస్య ఉందన్నారు. గత పాలకుల అనాలోచిత చర్యల వాళ్ల పట్టణంలోని మోర్లన్నీ నేడు చెరువుల్లోకి చేరుతున్నాయన్నారు. కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘర్షణలో ఇరువురికి తీవ్ర గాయాలు

పర్వతగిరి, అక్టోబర్ 25, ప్రభాతవార్త



ఇరువు వ్యక్తలు ఘర్షణపడి పరస్పరం దాడి చేసుకోవడంతో తీవ్ర గాయాలైన సంఘటన సోమవారం రాత్రి మండల కేంద్రంలో జరిగింది. ఎస్ఐ వీరభద్రారావు కథనం ప్రకారం మండల కేంద్రానికి చెందిన జూలపల్లి దేవేందర్ రావు, జూలపల్లి రవీందర్‌రావు అన్నదమ్ములు వీరు ఇరువురికి ఆస్తి తగాదాలు ఉన్నాయి. పోలీస్టేషన్‌తో సహా కోర్టులోనూ కేసులు నడుస్తున్నాయి. ఈ క్రమంలో సోమవారం రాత్రి రవీందర్‌రావుపై దేవేందర్‌రావు కొడుకు బుచ్చిరామరావు రాళ్లతో దాడి చేశాడు. పరస్పరం ఇద్దరు గొడవపడి ఘర్షణకు దిగడంతో రవీంద ర్రావు తలపగిలి తీవ్ర రక్తస్రావం అయింది. వెంటనే స్థానిక ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స చేయించుకొని మెరుగైన చికిత్స కోసం హనుమకొండలోని ప్రైవేటు ఆసుపత్రికి కుటుంబ సభ్యులు తరలించారు. రవీందర్‌రావు, కుమారుడు రాజేష్‌కుమార్ ఫిర్యాదు మేరకు బుచ్చి రామారావు అతని కుమారుడు రీతురావుపై హత్యాయత్నం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఇదిలా ఉండగా దాడిలో బుచ్చి రామరావుకు సైతం తీవ్ర గాయాలు అయ్యాయి. ఆయనను చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం.

## నేరాలు-దారుణాలు

# విద్యుద్ఘాతంతో ఎద్దు మృతి

పర్వతగిరి, అక్టోబర్ 25, ప్రభాతవార్త



విద్యుద్ఘాతంతో ఎద్దు మృతిచెందిన సంఘటన మండలంలోని ఏబితండా శివారు చాంప్లతండాలో బుధవారం నెలకొంది. గ్రామానికి చెందిన అర్మావత్ రెడ్యా ఎద్దు బుధవారం విద్యుత్ తీగలకు తగిలి అక్కడికక్కడే మృతిచెందింది. విద్యుతన తీగలు క్రిందకి ఉండడం వల్ల వేలాడుతున్న తీగలకు ఎద్దు తగిలి మృతిచెందినట్లు రైతు తెలిపారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా తమ ఎద్దు చనిపోయిందని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే విద్యుత్ అధికారులు నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.

# రుణాలు రెన్యూవల్ కావడం పట్ల సంతోషం

చెన్నారావుపేట, అక్టోబర్ 25, ప్రభాతవార్త



రైతుల పంట రుణాలు రెన్యూవల్ కావడం పట్ల సొసైటి చైర్మన్ ముద్దసాని సత్యనారాయణరెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎస్‌బిఐ బ్యాంక్ వరంగల్ రీజినల్ మేనేజర్ అబ్దుల్ రహీంషేక్, క్రెడిట్ సెక్షన్ చీఫ్, మేనేజర్ దుర్గాప్రసాద్‌లను చెన్నారావుపేట సొసైటి చైర్మన్ ముద్దసాని సత్యనారాయణరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశాలరు. బుధవారం వారిని ఆయన కలిపి పూల బొకేలు అందించి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. చెన్నారావుపేట సహకార సంఘం స్వల్పకాలిక రుణాల అకౌంట్ రూ.30 కోట్లకు సంబంధించినది ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2023-24 రెన్యూవల్ చేసినందుకు గాను అలాగే సకాలంలో అర్హత కలిగిన సభ్యులకు రుణాలు మంజూరు చేసినందుకుగాను ఆయన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న చేరికలు



నల్లబెల్లి, అక్టోబర్ 25, ప్రభాతవార్త

మండలంలోని రుద్రగూడెం గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు బీఆర్ఎస్ మోసపూరిత వాగ్దానాలు విసిగిపోయి కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలపై నమ్మకంతో బుధవారం గ్రామ పార్టీ అధ్యక్షులు అజ్మీర తిరుపతి, క్లస్టర్ ఇంచార్జి మామిళ్ల రాజిరెడ్డి, ఉపసర్పంచ్ బైకాని కోటి ఆధ్వర్యంలో 15 కుటుంబాలు దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా దొంతి మాట్లాడుతూ డిసెంబర్ 3న కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడబోతుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో అనుముల ముత్తరెడ్డి, బయ్య కుమారస్వామి, కుదురు రాజిరెడ్డి, గుండెబోయిన కుమార్, గోనెల సత్యం, గండు రమేష్, ఈర్ల రాంమూర్తి, ఈర్ల మదు, ఈర్ల రవి, గుర్రం రాజేందర్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి, ఎన్ఎస్‌యూఐ నియోజకవర్గ అధ్యక్షులు బేతి భరత్, నాయకులు గాదె కరుణాకర్, గాదె మోహన్, ఈర్ల రవి, ఈర్ల అనిల్, పాండవుల నర్సింగం, గాదె అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పాపయ్యపేటలో బిఆర్ఎస్ కార్యాలయం ప్రారంభం



చెన్నారావుపేట, అక్టోబర్ 25, ప్రభాతవార్త

మండలంలోని పాపయ్యపేట గ్రామంలో టిఆంఎస్ గ్రామ పార్టీ కార్యాల యాన్ని బుధవారం ఆ పార్టీ నాయకులు ప్రారంభించారు. ఇందుకు ముఖ్య అతిథిగా పాల్గొన్న పార్టీ ఇంచార్జి రాయిడి రవీందర్‌రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. విభేదాలు పక్కనపెట్టి కార్యకర్తలు, నాయకులు, పార్టీ గెలుపునకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ కంది కృష్ణరెడ్డి, మండల రైతు కన్వీనర్ బుర్రి తిరుపతి, జిల్లా రైతు సమితి తూటి శ్రీనివాస్, భద్రునాయక్, గ్రామ పార్టీ అధ్యక్షులు సుదర్శన్, మజ్జిగ రాంబాబు, కేశవరెడ్డి, రవి, సత్యం, రవి, దేవ్‌సింగ్, దేవ్‌సింగ్, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ గ్రామ ఎన్నికల కన్వీనర్ నరేందర్

చెన్నారావుపేట, అక్టోబర్ 25, ప్రభాతవార్త



భారత రాష్ట్ర సమితి చెన్నారావుపేట గ్రామ ఎన్నికల కన్వీనర్‌గా బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు కుసుమ నరేందర్‌ను నియమించినట్లు మండల ఎన్నికల ఇంచార్జి ఆర్ఎస్ఎస్ రాష్ట్ర డైరెక్టర్ రాయిడి రవీందరెడ్డి, మండల పార్టీ కన్వీనర్ వైస్ ఎంపిపి కంది కృష్ణారెడ్డి తెలిపారు. రాభోయే సాధారణ ఎన్నికల్లో భాగంగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న నరేందర్‌ను చెన్నారావుపేట గ్రామ ఎన్నికల కన్వీనర్‌గా నియమిస్తున్నామని అన్నారు. గ్రామ పార్టీ బాధ్యులు, కార్యకర్తలతో సమన్వయం చేసుకోవాలని వారు సూచించారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆదేశం మేరకు అందరితో కలిసి పార్టీ అభివృద్ధికి పాటుపడుతున్నారన్నారు.

# గ్రామ గ్రామాన బిఆర్ఎస్ పార్టీని భలోపేతం చేయాలి

దుగ్గొండి, అక్టోబర్ 25, ప్రభాతవార్త



గ్రామ గ్రామాన బిఆర్ఎస్ పార్టీని భలోపేతం చేసేవిధంగా ప్రతి కార్యకర్త నిరంతరం పాటుపడాలని నర్సంపేట నియోజకవర్గ యూత్ కన్వీనర్ శానబోయిన రాజ్‌కుమార్ అన్నారు. మండలంలోని వెంకటాపురం గ్రామంలో బుధవారం యూత్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో అన్ని రంగాల్లో ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. గ్రామాల్లో మౌళిక వసతులు కల్పించే విధంగా కృషి చేశారన్నారు. పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. రైతుల కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి అనేక పథకాలను ప్రవేశపెట్టి అండగా నిలిచారన్నారు. నర్సంపేట నియోజకవర్గ ప్రజలు మరొకసారి పెద్ది సుదర్శన్‌రెడ్డిని ఆదరించి గెలిపించాలన్నారు. బడుగు బలహీణ వర్గల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రతి నిరుపేదను ఆదుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, సొసైటి చైర్మన్ ఊరటి మైపాల్‌రెడ్డి, ఎంపిటిసి మోహన్‌రావు, ఉపసర్పంచ్ ఊరటి జైపాల్‌రెడ్డి, కంది శంకర్, పొగాకు బాలకృష్ణ, ఊరటి రవి, నాంపెల్లి సుధాకర్, జంగిలి రవి, స్వప్న రమేష్, బంక రాజు, గొర్కటి రాజు, అనిల్, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# దీక్షకుంట్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు



నెక్కొండ, అక్టోబర్ 25, ప్రభాతవార్త

నెక్కొండ మండలంలోని దీక్షకుంట్ల గ్రామానికి చెందిన పలువురు బిఆర్ఎస్ నాయకులు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నర్సంపేట మాజీ శాసన సభ్యులు కాభోయే ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నూతనంగా పార్టీలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. గృహలక్ష్మితో ప్రతి మహిళకి ఇంటి యజమానురాలికి 2500 రూపాయలతో ఆర్థిక సాయం అందించే కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ చేపట్టిందన్నారు. ఇల్లులేని నిరుపేదలకు ఇంటి స్థలంలో ఇల్లు కట్టుకునేందుకు ఐదు లక్షల రూపాయల ఆర్థిక సాయం ఎస్సీ, ఎస్టీలకు 6 లక్షల వరకు అందించే కార్యక్రమాన్ని కూడా కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్నారు. ఈ రాష్ట్రంలో మహిళలకు బస్సు ప్రయాణాన్ని ఉచితంగా అందిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో కొయ్యడ ప్రశాంత్, తెరాసా వ్యవస్థాపక నాయకులు బీసీ నాయకులు, తోట సురేందర్, నర్సింహ రాములు, చీకటి రవి, అందె రఘు, విజయ్, నర్సింహరాములు, వళ్ళజి అనిల్, అందే స్వామి, కోరె దినేష్ తదితరులు ఉన్నారు.

# గొల్లకురుమల సమస్యలను మేనిఫెస్టోలో చేర్చాలి

నర్సంపేట, అక్టోబర్ 25, ప్రభాతవార్త



రాభోయే అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు గొల్లకురుమల సమస్యలను మేనిఫెస్టోలో చేర్చాలని గొర్రెలు, మేకల పెంపకందార్ల సంఘం (జీఎంపీఎస్) వరంగల్ జిల్లా కార్యదర్శి పరికి మధూకర్ డిమాండ్ చేశారు. బుధవారం నర్సంపేట పట్టణ కేంద్రంలో జిల్లా గౌరవ అద్యక్షులు చల్లమల్లయ్య అధ్యక్షతన ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించగా ఈ సమస్యనికి ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి పరికి మదూకర్ హాజరై మాట్లాడుతూ గొల్ల కురుమలకు గొర్రెల పంపిణి చేస్తామని ఏడేల్లయినా మోసిగించి మళ్లీ ఓట్ల కోసం గ్రామాలకు వచ్చే నాయకులను నిలదీయాలని పిలుపు నిచ్చారు. గొల్లకురుములకు రెండు విడతల్లో 11600 మంది లబ్ధిదారులకు ఇవ్వవలసిన గొర్రె ల పంపిణిలో భాగంగా నగదు బదిలీ చేయాలని, 50 సంవత్సరాలు నిండిన గొల్లకాపరులకు 10 లక్షల ఎక్స్‌గ్రేషియా, గొర్రెల షెడ్లు, జీవాలకు ఉచిత వైద్యం, ప్రతి గ్రామంలో పశువైద్యశాలను ఏర్పాటు, గ్రామాలలో సొసైటి భవనాల నిర్మాణనికై 20 లక్షల రూపాయలు కేటాయించాలని, ప్రతి సొసైటికి మూగజీవాల మేత కోసం 20 ఎకరానికి భూమిని కేటాయించాలని, చదువుకున్న గొల్లకురుమ యువతకు ప్రభుత్వం పూర్తి సబ్సిడతో గొర్రెల ఫామ్స్ ఏర్పాటు చేయాలని, మూగ జీవాల మేత కోసం పోరాడి సాధించుకున్న 1016556 జీవోలకు పకడ్బందీగా అమలు చేసి ప్రభుత్వ పంచరాయి, పోరంబోకు, కవల కట్టు, భూములకు హద్దులు ఏర్పాటు చేయాలని, మొదలైన డిమాండ్లను అన్ని రాజకీయ పార్టీలు మేనిఫెస్టోలో చర్చించాలని డిమాండ్ చేశారు. గొల్లకురుమల సమస్యలను మేనిఫెస్టోలో చేర్చుకుంటే రానున్న ఎన్నికల్లో రాజకీయ పార్టీలకు ఓటమి తప్పదని హెచ్చరించారు. కమిటీ సభ్యులు జక్క రవి, నాంచారి కుమరాస్వామి, లింగ్న, పేరబోయిన నరేష్, కుమార్, వేల్పుల అఖిల్, పాల్గొన్నారు.

# మండలంలో కాంగ్రెస్ విస్తృత ప్రచారం..

**-జీలపల్లిలో కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలపై గడపగడపకు ప్రచారం**

**-రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు తథ్యం -ధీమా వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు**



**మహముత్తారం, అక్టోబర్ 25, ప్రభాతవార్త**

ఏఐసీసీ కార్యదర్శి, మాజీమంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు మహముత్తారం మండలంలోని జీలపల్లి గ్రామంలో, శివాలయంలో గ్యారంటీ కార్డులకు పూజ చేసిన అనంతరం, తెలంగాణ కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాల గురించి గడపగడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అవగాహన కల్పించారు. రాష్ట్రంలోని పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని, ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వంద రోజుల్లో గ్యారంటీ కార్డులో చెప్పిన ప్రకారంగా హామీలన్ని అమలు చేస్తుందని చెప్పారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పక్కల సడువలి, కత్తొ రేగులగూడెం సర్పంచ్ భూషి దేవేందర్ రెడ్డి, మహముత్తారం ఎస్టీసెల్ మండల అధ్యక్షుడు అనుప వెంకటయ్య, సింగిల్‌విండో డైరెక్టర్ కొడపర్తి శ్రీశైలం, గ్రామ కమిటీ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, గ్రామ కమిటీ మహిళా అధ్యక్షురాలు సాయం సత్తమ్మ, వార్డు మెంబర్ తడాండ్ల భాస్కర్, చీడం వనిత–తిరుపతి, సీనియర్ నాయకులు కొడిపే రాజు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గావిడి నరేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు కండెల కిరణ్, మేడిపల్లి సాంభరాజు, మేడిపల్లి రాజు, గావిడి పవన్ కళ్యాణ్, చింతల నారాయణ, చింతల కృష్ణస్వామి, లింగమల్ల దుర్గయ్య, రత్నం సడవలి, బీసీసెల్ అధ్యక్షుడు రంగు సడవలి, చకినాల రాజయ్య, పుల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల కోడ్‌ను ఉల్లంగించోద్దు : ఎంపీడీవో

**-పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి టెక్నికల్ అసిస్టెంట్ల సమీక్షలో దిశా నిర్దేశం**

**మహముత్తారం, అక్టోబర్ 25, ప్రభాతవార్త**

ఎన్నికలు పూర్తయ్యే వరకు ఉల్లంఘున కాకుండా తగు జాగ్రత్త చర్యలు పాటించాలని మహముత్తారం యంపిడిఓ పెద్ది ఆంజనేయులు, తాసీల్దార్ శ్రీనివాస్ అన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు. ఈనెల 9న రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తాన నియమావళి అమలులోకి వచ్చినందున, ఎన్నికలు పూర్తయ్యే వరకు ఎలాంటి ఉల్లంఘున జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఎలాంటి సంఘటన జరిగిన వెంటనే తహశీల్దార్ లేదా మాడల్ కోడ్ అధికారి, యంపిడిఓకి తెలియజేయాలని తెలిపారు. అలాగే అన్ని పోలీంగ్ కేంద్రాలలో మౌళిక సదుపాయాలను కల్పించాలని సూచించారు. అనంతరం మహత్మాగాంధీ జాతీయ గ్రామీణ




ఉపాధిహమీ పథకం ద్వారా నూతనంగా అవసరమైన లేబర్ బడ్జెట్ తయారు చేయడానికి గ్రామ సభలు నిర్వహించి ప్రతిపాదనలు తయారు చేయాలని, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్‌లను ఆదేశించారు. నేటి నుంచి ప్రతి గ్రామంలో 50మంది కూలీలు పనికి వచ్చేలా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. అలాగే రైతులకు హర్టికల్చర్ పంటల సాగు గురించి అవగాహన కల్పించి ప్రతి గ్రామంలో రైతులతో రిజిస్ట్రేషన్ చేపించాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో యంపిఓ యం.శ్రీనివాస్ రావు, ఏపిఓ మోరె కుమారస్వామి, టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు

**-గుడుంబా సామగ్రిని ధ్వంసం చేసి కేసు నమోదు**




**మహముత్తారం, అక్టోబర్ 25, ప్రభాతవార్త**

వ ం ప ా వ ు త ్ ా ం ం మండలంలోని కొర్లకుంట గ్రామ పంచాయతీ పరిధిలోని లంబాడిపల్లిలో ఎస్ఐ సుధాకర్ దాసరి ఆధ్వర్యంలో సిబ్బందితో గుడుంబా స్థావరాలపై ఆకస్మీక దాడులు నిర్వహించారు. అజ్మీరా కేస్లీ బాయ్ ఇంట్లో గుడుంబా బట్టిని గుడుంబా తయారికీ ఉపయోగించు సామాగ్రిని బెల్లం పానకంను ధ్వంసం చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సుధాకర్ దాసరి తెలిపారు.

## మేడిగడ్డ బ్యారేజ్ కుంగుబాటుకు కేసిఆర్ నైతిక బాధ్యత వహించాలి

**-బ్యారేజ్ దుర్ఘటనపై సమగ్ర విచారణ చేపట్టాలి**

**-బిఎస్పీ మండల అధ్యక్షుడు బొడ్డు రాజబాబు డిమాండ్**



**కాటారం, అక్టోబర్ 25, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లక్ష కోట్లు వెచ్చించి ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మాణం చేసిన మేడిగడ్డ ప్రజాఎక్టు మేడిపండు చందంగా మారిందని ఆయన అన్నారు. బ్యారేజ్ నిర్మాణంలో నాసిరకం నిర్మాణ సామాగ్రి వాడి లోప భూయిష్టమైన డిజైనింగ్‌లో ప్రాజెక్టు నాణ్యత తిలోదకాలివ్వడం జరిగిందని ఆరోపించారు. 3రోజుల క్రితం ఇరవై నంబర్ ఫిల్లర్ వంతెన కృంగి పోవడంతో వంతెన భవిష్యతన ప్రశ్నార్థకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. మేడిగడ్డ బ్యారేజ్ వంతెన కుంగుబాటుకు ముఖ్యమంత్రి కేసిఆర్ నైతక బాధ్యత వహించాలని బిఎస్‌పి మండల శాఖ తరపున బొడ్డు రాజబాబు డిమాండ్ చేశారు.




## కాటారంలో రెండు ఇండ్లలో చోరి..

**-బంగారు ఆభరణాలను దొంగిలించిన వైనం**

**-క్లూసీం టీం రంగ ప్రవేశం..వేలి ముద్రల సేకరణ**

**-కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసుల వెల్లడి**



**కాటారం, అక్టోబర్ 25, ప్రభాతవార్త**

కాటారం గ్రామంలోని ఆదర్శనగర్‌కు చెందిన రెండు ఇండ్లలో గుర్తు తెలియని వ్యక్తులు తాళాలు, బెడాళాను, స్రూృలను తొలగించి, పగులగొట్టి ఇంట్లో ఉన్న బంగారు ఆభరణాలను అపహరించుకొని పోయినట్లు కాటారం పోలీసులు తెలిపారు. ఆదర్శనగర్‌కు చెందిన రేపాల వేణుగోపాల్, ముస్కుల సురేందర్ రెడ్డి ఇండ్లకు వారు కుటుంబ సమేతంగా గోదావరిఖనికి చుట్టపు చూపుకు వెళ్లి తిరిగి వెళ్లి వచ్చేసరికి వేణుగోపాల్ ఇంట్లో గల బీరువాలో ఉన్న రెండు తులాల విలువైన బంగారు ఆభరణాలు, సురేందర్ ఇంటి బీరువాలో ఉన్న తులంన్నర బంగారు ఆభరణాలను ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించుకు పోయారని ఫిర్యాదు చేయగా పి.ఎస్ఐ కె.ప్రసాద్ కేసు నమోదు చేసి క్లూస్ టీంను పిలిపించి వేలి ముద్రలను కలెక్ట్ చేసి, ఐటి కోర్ టీం సభ్యులను పిలిచి, టవర్ డంప్‌లతో, సీసీ కెమెరాల ద్వారా దర్యాప్తుల చేస్తున్నట్లు కాటారం ఎస్ఐ యం.అభినవ్ తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రెండులక్షల ఉద్యోగాలు భర్తీ- దొంతి



**ఖానాపురం, అక్టోబర్ 25, ప్రభాతవార్త**

మండలంలోని అయోధ్యనగర్ గ్రామం నుంఇ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ తక్కళ్లపెల్లి రవీందర్‌రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో 40 కుటుంబాలు చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన యువకులందరికీ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దొంతి మాధవరెడ్డి ఈ సందర్భంగా మాధవరెడ్డి మాట్లాడుతూ ఏదైతే తెలంగాణ రాష్ట్రం ఏర్పడితన తర్వాత యువకల జీవితాలు విద్యార్థిని విద్యార్థుల యొక్క జీవితాలు బాగుపడుతాయని ఆలోచనలో తెలంగాణ రాష్ట్రాన్ని సోనియాగాంధీ ప్రసాదిస్తే ఈ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత యువకులు విద్యార్థులు నిరుద్యోగుల నోట్లో మట్టి కొట్టి నిరుద్యోగ యువతీ యువకుల జీవితాలతో చెలగాగమాడుతున్న కేసిఆర్ ప్రభుత్వానికి ఈ ఎన్నికల్లో ఓటు ద్వారా గుణపాఠం చెప్పాలని అన్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు రేపాక ఐలయ్య, మూడు అశోక్, గణిపాక నర్సయ్య, గుగులోతు దేవుల, గుగులోతు మంగయ్య, గుగులోతు మోతిలాల్, గుగులోతు ఏరియా, రాదారపు రాజు, మామిడి శంకర్, కొనకటి ప్రవీణ్, యార కార్తిక్, స్టాలిన్, గుండ్ల రాహుల్, ఎర్ర వంశీ, తేజావత్ నగేష్, తేజావత్ నరేందర్, మేడిద శ్రీకాంత్, భూక్య రామచంద్ర, కొత్తం రాకేష్, జిల్లోజు నాగేంద్రచారి, పుప్పాల రాజు, గొట్టం జన్నయ్య, పెండ్లి అభినయ్, పిన్నింటి కార్తిక్, జిల్లోజు రమేష్, మేడిద తరుణలు చేరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.




# ఆసియా పారా క్రీడల్లో దీప్తికి బంగారు పతకం

ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 25 ప్రభాతవార్త : ఈనెల 22నుంచి 28తేదీల్లో రిపబ్లిక్ ఆఫ్ చైనాలోని హాంగౌజ్ నగరంలో జరుగుతున్న ఆసియా పారా క్రీడల్లో వరంగల్ జిల్లా తొర్రూరు మండలంలోని అనుబంధ కళాశాల సమతా డిగ్రీ, పీజీ కాలేజ్ పూర్వ విద్యార్థిని జీవంజి దీప్తి మహిళల 400మీటర్ల పరుగు పందెంను



56.69సెకండ్లలో పూర్తిచేసి ఆసియా పారాగేమ్స్ తోపాటు ఆసియా రికార్డును సృష్టించి టి20 కేటగిరిలో బంగారు పతకం పొంది నందుకు గాను జీవంజి దీప్తిని వైస్ ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ అభినందనలు తెలియచేశారు. కాకతీయ విశ్వవిద్యాలయ క్రీడాకా రులు ముమ్ముందు మరిన్న పతకాలు సాధిం చాలని ఆయన అన్నారు. కల్లెద గ్రామానికిచెందిన దీప్తి కాకతీయ విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాల పూర్వ విద్యార్థిని, 2023 సంవత్సరంలో తన బీఏ మూడవ సంవత్సరం పూర్తి చేసిందని, విశ్వవిద్యాలయ స్పోర్ట్స్ బోర్డు సెక్రటరీ ఆచార్య టి.సవితా జ్యోత్స్న వెల్లడించారు. పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు దీప్తిని అభినందించారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



అక్టోబర్ 25, ప్రభాతవార్త ప్రభాతవార్త ప్రతినిధి వరంగల్ మండలంలోని సన్నూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కోల రామ్మూర్తి ఇటీవల మరణించగా బుధవారం వారి దశ దిన కార్యక్రమంలో మండల పార్టీ ఇంచార్జి గుడిపూడి గోపాల్‌రావు, పాల్గొని చిత్రపటానికి నివాళ్లర్పించి బాధజత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, సర్పంచ్, నలమాస సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో కేంద్ర బలగాల కవాతు



అక్టోబర్ 25, ప్రభాతవార్త ప్రతినిధి వరంగల్ వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో బిఎస్ఎఫ్ కేంద్ర బలగాల బృందం పోలీస్ స్టేషన్ నుండి జాతీయ రహదారి మీదుగా పలు కానీలలో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట ఏసీపీ రఘు మాట్లాడుతూ ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట సిఐ శ్రీనివాస్, ఎస్ఐలు దేశిని విజయ్‌కుమార్, ప్రవీణ్‌కుమార్, ఎంపిటిసి ఐత రాంచందర్, ఏఎస్ఐలు దేశిని విజయ్‌కుమార్, ప్రవీణ్‌కుమార్, ఎంపిటిసి ఐత రాంచందర్, ఏఎస్ఐ సదానందం, కానిస్టేబుళ్లు నర్సింగరావు, మహేందర్, శ్రీనివాస్, లక్ష్మణ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## దూర విద్యా డిగ్రీ పరీక్షల ఫలితాలు విడుదల

ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 25 ప్రభాతవార్త : ఆగస్టు నెలలో నిర్వహించిన కాకతీయ విశ్వవిద్యాలయ దూరవిద్య డిగ్రీ మొదటి, రెండవ, మూడవ సంవత్సరం బీఏ, బీకాం, బీబీఎ, బీఎస్సీ పరీక్షా ఫలితాలను వైస్‌చాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ బుధవారం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు, అదనపు పరీక్షల నియంత్రణ అధికారులు ఆచార్య మహ్మద్ ముస్తఫా, డాక్టర్ ఎ.నరేందర్ పాల్గొన్నారని, మరిన్ని వివరాలు విశ్వవిద్యాలయ వెబ్‌సైట్‌లో చూడవచ్చునని విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.



# అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తాం

**-నిజాయితే మా మార్గంగా- అభివృద్ధి లక్ష్యంగా మీ ముందుకు వస్తున్న ఆశీర్వదించండి**

**- బిజెపి వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి రావుపద్మ**



ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ: రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం బిజెపం వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి రావుపద్మ హనుమకొండ సుబేదారి ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో వాకర్స్‌నీ కలిసి ప్రచారం నిర్వహించి కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి ప్రధాని నరేంద్రమోడి మార్గదర్శకత్వంతో వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో, తెలంగాణ రాష్ట్రంలో బిజెపికి అవకాశం కల్పించి డబుల్ ఇంజన్ సర్కారు ఏర్పాటుకు సహకరించాలని వాకర్స్‌ని అభ్యర్థించడం జరిగిందన్నారు. తెలంగాణ ప్రజల ఉద్యమ ఆకాంక్షలు నెరవేరాలంటే రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంఓలకి రావాల్సిందే అన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో బిజెపి క్షేత్రస్థాయిలో చాలా బలంగా ఉందన్నారు. ఈ సారి ఎన్నికల్లో బిజెపి విజయం తథ్యమన్నారు. ప్రధాని నరేంద్రమోడి ప్రజలందరి అభివృద్ధి కోసం మౌళిక వసతులు కల్పిస్తూ మరోవైపు సంక్షేమ ఫలాలు అందిస్తుంటే కేసీఆర్ మాత్రం కుట్ర రాజకీయాలతో అధికార దుర్వినియోగం చేస్తున్నాడన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ అంతర్గత ఒప్పందాలతో టికెట్ల పంపిణి నుండి గెలిచాక పార్టీ మార్పు వరకు అన్ని అంశల్లో ముందస్తు అవగాహనతోనే ప్రజలు ముందుకు వస్తున్నారన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో బిజెపి నాయకులు మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు, జిల్లా ప్రధాన కార్యదర్శులు కోలను సంతోష్‌రెడ్డి, దేశిని సదానందంగౌడ్, నియోజకవర్గ కన్వీనర్ కందగట్ల సత్యనారాయణ, బిజెపి నాయకులు మట్ట రాజశేఖర్‌రెడ్డి, గుజ్జుల మహేందర్‌రెడ్డి, కే.విజయలక్ష్మి, మునిగాల పద్మ, పుల్యాల రవీందర్‌రెడ్డి, పెద్ది మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీ పథకాలను తక్షణమే అమలు చేస్తాం

**- హనుమకొండ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి నాయిని**



ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రభుత్వం రాగానే మహాలక్ష్మి, రైతు భరోసా గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాసం, చేయూత ఈ 6 గ్యారంటీ స్కీంలను తక్షణమే అమలు చేస్తామని నాయిని రాజేందం రెడ్డి అన్నారు. నేడు నాయిని రాజేందర్‌రెడ్డి ప్రజాదీవెన యాత్రలో భాగంగా కాజీపేట 47వ డివిజన్‌లో కడిపికొండ ఫ్లైఓవర్ బ్రిడ్జి నుండి ప్రారంభమై పాపడాల గల్లి, బెల్ట్ ఖాదర్, హరీష్ ముదిరాజ్, పెట్రోల్ బంక్ డీజిల్ కాలనీ, శాంతినగర్ టెంపుల్, అక్షర స్కూల్, ప్రసాద్, హాస్పిటల్ రోడ్డు నెంబర్ సత్యసాయి పెట్రోల్ బంక్, పోచమ్మ టెంపుల్, గవర్నమెంట్ హైస్కూల్ మీదుగా సాగి బాపూజీ నగర్ చౌరస్తా వద్ద ముగిసింది. ఈ సందర్భంగా నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకుల మోసపూరిత మాటలు నమ్మవద్దని, అధికారం కోసం వీరు ఎంతకైనా తెగిస్తారని, తొమ్మిదిన్నర సంవత్సరాలల్లో చేయనిది ఎప్పుడు ఏం చేస్తారో ప్రజలు, విద్యావంతులు, మేదావులు గమనించాలని నాయిని రాజేందర్‌రెడ్డి ఇచ్చిన హామీలను పక్కనపెట్టి ఆర్బాటాలు, అబద్దాలు, మాయమాటలతో పరిపాలన కొనసాగిస్తున్నారన్నారు. వినయ్‌భాస్కర్ నువ్వు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాజీపేట బస్టాండ్, జూనియర్ కాలేజీ కావాలని కొట్లాడినవు కదా మరి ఇప్పుడు మీ ప్రభుత్వమే కదా అధికారంలో ఉంది మరి ఎందుకు నువ్వు తేలేక పోయావన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రభుత్వం రాగానే మహాలక్ష్మి, రైతుభరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాసం, చేయూత, ఈ ఆరు గ్యారంటీ స్కీంలను తక్షణమే అమలు చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏదయితే చెబుతుందో అది ఖచ్చితంగా చేస్తుంది ఇది వరకు చేసాము ఇప్పుడు చేస్తాం కాబట్టి ప్రజలందరు మోసపూరి బిఆర్ఎస్ పార్టీకి ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పి కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు షేక్ అజగర్, కార్పొరేటర్ పోతుల శ్రీమాన్, టి.మానస, టి.మధు, మహమ్మద్ అంకుష్, ఇప్ప శ్రీకాంత్, గరిగె శివ, బొబ్బిలి నాగరాజు, బాలకృష్ణ, నికుంజన్, మహమ్మద్ బిలాల్, కిరణన, హుస్సేన్, బంక సంపత్, అంబేద్కర్ రాజు, డివిజన్ అధ్యక్షులు టి.సుధాకర్, పి.అంజనేయులు, నాగపురి లలిత, రంగు సుధీర్, ఆరూరి సాంబయ్య, కే.సమ్మయ్య, ఫాన్సీస్‌రెడ్డి, సయ్యద్ అప్సర్,మహమ్మద్ అఫ్జల్, నసీం, జహన్, క్రాంతి భరత్, తాళ్లపెల్లి మేరి, బంక సరళ, గుంటి స్వప్నపాల్గొన్నారు.

# మైనారిటీల సంక్షేమమే బిఆర్ఎస్ పార్టీ లక్ష్యం

**- బీఆర్ఎస్ మైనార్టీ సెల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎండి నయీముద్దీన్**

**- మైనార్టీలకు బిఆర్ఎస్ పార్టీ అండ**



ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ: ముస్లిం మైనార్టీల సంక్షేమమే బిఆర్ఎస్ పార్టీ లక్ష్యమని బిఆర్ఎస్ పార్టీ మైనారిటీ సెల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎండి నయీముద్దీన్ అన్నారు. బుధవారం బాల సముద్రంలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోను ఉర్దూలో ఆవిష్కరించి విడుదల చేశారు. ఈ సందర్భంగా నయీముద్దీన్ మాట్లా డుతూ బిఆర్ఎస్ పార్టీ ముస్లిం మైనార్టీలకు అండగా నిలుస్తుందని అన్నారు. ఉర్దూ ఘర్లు, షాదీ ఖానాలు, మసీదుల నిర్మాణాలతో పాటు, మైనారిటీల గురుకుల పాఠశాలలు, కళాశాలలో ఏర్పాటు చేసి విద్యావరంగా పెద్దపీట వేస్తుందన్నారు. లక్ష రూపాయల చెక్కులను కుట్టు మ ఇషన్లను పంపిణీ చేసి అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. మైనార్టీల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టి ఇస్తుందన్నారు. మైనారిటీ మహిళల పెళ్లి కోసం రూ.101116 ఇస్తూ షాదీ ముబారక్ చెక్కును అందిస్తున్న ఘనత, అందిస్తున్న ఏకైక రాష్ట్రంల తెలంగాణ రాష్ట్రం అని అన్నారు. మైనార్టీల బంధుతో పాటు గృహలక్ష్మి పథకంతో కూడా అవకాశం కల్పిస్తున్న సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మైనారిటీ నాయకులు అబ్దుల్ ఖుద్దూస్, బియాబాని, సోని, మహమ్మద్, అఫ్జల్, హుస్సేన్, డాక్టర్, అక్బర్, ఇస్మాయిల్, సత్తార్, అంకూషావలి, ఖలీల్, సాదిక్, షౌకత్, తస్లీమ్, పర్వేన్, యూసిన్‌తో పాటు పాల్గొన్నారు.

# మతోన్మాద అవినీతి రాజకీయాలను తిప్పికొట్టండి

**- బిఆర్ఎస్ అవినీతికి నిదర్శనం మేడిగడ్డ ప్రాజెక్టు - బహుజన బిడ్డ ప్రశ్నించే గొంతుక పెద్దారపు రమేష్‌ను గెలిపించండి - ఎంసిపిఐ(యు) ప్రధాన కార్యదర్శి మదికాయల అశోక్ ఓంకార్**



**నర్సంపేట, అక్టోబర్ 25, ప్రభాతవార్త**
ప్రజా సంక్షేమం ముసుగులో మతోన్మాధాన్ని రెచ్చగొట్టి ప్రజావ్యతిరేక అవినీతికర విధానాలకు పాల్పడుతున్న బూర్జువా భూస్వామ్య రాజకీయ పార్టీలను ప్రజలు తిరస్కరించాలని ఎంసిపిఐ (యు) జాతీయ ప్రధాన కార్యదర్శి మద్దికాయల అశోక్ ఓంకార్ పిలుపునిచ్చారు. బహుజన బిడ్డ కష్టజీవుల పక్షపాతి ప్రశ్నించే గొంతుక అమరజీవి అసెంబ్లీ టైగర్ ఓంకార్ అడుగుజాడల్లో సాగుతున్న కామ్రేడ్ పెద్దారపు రమేష్‌ను ఆదరించి గెలిపించాలని కోరారు. నర్సంపేటలోని ఓంకార్ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మద్దికాయల అశోక్ ఓంకార్ మాట్లాడుతూ దేశంలో మోడి బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలతో 25లక్షల కోట్ల రూపాయలను మాఫీ చేసి పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తున్నదని ప్రజా సంక్షేమం విస్మరించి కార్పొరేట్ శక్తులకు మోకరిల్లి మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ ప్రజల మధ్యన చిచ్చుపెట్టి పాలన కొనసాగిస్తున్నారని ఈ క్రమంలో మణిపూర్‌లో జరిగిన అల్లర్లు మహిళలపై విచక్షణారహిత దాడులు ఊపా చట్టాలను ఉపయోగిస్తూ మైనారిటీలపై హింసలకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అదేవిధంగా రాష్ట్రంలో కేసిఆర్ బిఆర్ఎస్ ప్రభుత్వం అమలుకాని హామీలను గుప్పిస్తూ ప్రజా సంక్షేమం ముసుగులో అనేక అవినీతి అక్రమాలకు పాల్పడుతూ వేలకోట్ల రూపాయల ప్రజాధనాన్ని కొల్లగొడుతున్నారని అందుకు ప్రత్యక్ష తార్కాణమే కాళేశ్వర మేడిగడ్డ ప్రాజెక్టు అని మేడిగడ్డ ప్రాజెక్టులో జరిగిని అవినీతి అక్రమాలపై లోప భూయిష్ట పనులపై తూతూ మంత్రంగా విచారణ జరపకుండా లోతుగా పరిశీలించి అవినీతికి పాల్పడిన అధికారులు, ప్రజాప్రతినిధులపై క్రిమినెల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బిజెపి మోడికి బీ టీముగా బిఆర్ఎస్ ఎంఐఎం పార్టీలు నిలిచాయని ఆరోపించారు. గత కాంగ్రెస్ అవినీతికర విధానాల కంటే రెట్టింపు పద్ధతిలో బిజెపి టిఆర్ఎస్ పాలనలో అవినీతికి పాల్పడుతున్నారని అందుకని బిజెపి టిఆర్ఎస్ కాంగ్రెస్ లాంటి బూర్జువా భూస్వామ్య అవినీతికర అవకాశవాద పార్టీలను వచ్చే ఎన్నికల్లో ఓడించాలని ఈ క్రమంలో నిత్యం పేద బడుగు బలహీణ వర్గాలకు అండగా నిలిచి నీతిగా నిజాయితీగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న బిఎల్ఎఫ్ బలపరిచిన ఎంసిపిఐ(యు) అభ్యర్థి పెద్దారపు రమేష్‌ను నర్సంపేట అసెంబ్లీ నియోజకవర్గం నుంచి అసెంబ్లీకి పంపి కష్టజీవుల గొంతుకల నిలువాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి, రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాబురావు, డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజాసాహెబ్, ఏఐఎఫ్డిఎస్ జిల్లా నాయకుడు మార్త నాగరాజు, డివిజన్ నాయకుడు పేరబోయిన ఐలోని పాల్గొన్నారు.

# బిఎస్‌పి పార్టీది ప్రజల జీవితాలను మార్చే మేనిఫెస్టో

**- గుండాల మదన్‌కుమార్**

**నర్సంపేట, అక్టోబర్ 25, ప్రభాతవార్త**
బిఎస్‌పి పార్టీ ఎన్నికల మేనిఫెస్టో ప్రజల జీవితాలను మార్చే విధంగా ఉందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి నర్సంపేట ఇంచార్జి డాక్టర్ గుండాల మదన్‌కుమార్ అన్నారు. బుధవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి పార్టీల మేనిఫెస్టో నమ్మించి మోసం చేసి ఓట్లు దండుకోవడానికే ఉపయోగపడుతుందని ఆ పార్టీలను ప్రజలు ఎవరు నమ్మరని అన్నారు. బిఎస్‌పి పార్టీ ముఖ్యమంత్రి అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, ప్రజల జీవితాలను నిలబెట్టే విధంగా మేనిఫెస్టోను రూపొందించారన్నారు. అన్ని వర్గాల ప్రజల జీవితాల్లో వెలుగులు నింపి అత్యధికులకు ఉపయోగపడే విధంగా మేనిఫెస్టో ఉందన్నారు. విద్యార్థులు, యువకులు, నిరుద్యోగులకు చేయూతనిచ్చి ఆత్మగౌరవంతో బ్రతికే మేనిఫెస్టో విడుదల చేశామని అన్నారు.



ముఖ్యంగా పది ప్రధాన హామీలతో విడుదల చేశామని బిఎస్‌పి పార్టీ అధికారంలోకి వస్తే యువతకు ఐదేళ్లలో పదిలక్షల ఉద్యోగాలు, షాడో మంత్రులుగా విద్యార్థి నాయకులను ఎంచుకుంటామన్నారు. పూలే విద్యాదివెన కార్యక్రమంలో భాగంగా మండలానికొక ఇంటర్నేషనల్ స్కూల్ ప్రతి మండలం నుంచి ఏటా వంద మంది విద్యార్థులకు విదేశి విద్య డాటా కోడింగ్‌లో శిక్షణ ఇస్తామన్నారు. బీం రక్షా కేంద్రల్లో భాగంగా వృద్ధులకు హాస్టల్, ఆహారం, ఉచిత వైద్యసేవలు, రక్షా కేంద్రాల్లో వికలాంగులకు ఒంటరి మహిళలకు తోడ్పాటు, బ్లూజాబ్‌కార్డు కార్యక్రమంలో భాగంగా పల్లె, పట్టణాల్లో 150 రోజుల ఉపాధహామి పనితో పాటు రోజు కూలీ 350కి పెంపు కూలీలకు ఉచిత రవాణా, రూపాయలు 15లక్షల ఆరోగ్య జీవితబీమా, నూరేళ్ల ఆరోగ్య ధీమా కార్యక్రమంలో భాగంగా ప్రతి కుటుంబానికి రూపాయలు 15లక్షల ఆరోగ్య బీమా ప్యాకేజీ ఏటా రూపాయలు 25వేల కోట్లతో పౌష్టికాహార బడ్జెట్ కేటాయింపు, వలుస కార్మికుల సంక్షేమ నిధిలో భాగంగా రూపాయలు 5వేల కోట్ల నిధితో గల్ఫ్ కార్మికులకు సంక్షేమ బోర్డు, వలుస కార్మికులకు వసతి, లారీ, ట్యాక్సీ డ్రైవర్లకు 600 సబ్సిడీ క్యాంటీన్ల ఏర్పాటు షేక్ బదంగీ గృహ భరోసా కార్యక్రమంలో భాగంగా ఇల్లులేని వారికి 550 చదరపు గజాల ఇంటి స్థలం ఇల్లు కట్టుకునే వారికి ఆరు లక్షల సహాయం ఇంటి పునర్ నిర్మాణానికి రూపాయలు లక్ష సహాయం, దొడ్డి కొమురయ్య భూమి హక్కు కార్యక్రమంలో భాగంగా భూమి లేని ప్రతి పేద కుటుంబానికి ఒక ఎకరం భూమి మహిళా పేరిట పట్టా ఇస్తామన్నారు. ఈ సమావేశంలో బుర్రి సాగర్, ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాసాని రమేష్, జిల్లా ఈసీ మెంబర్ గజ్జి దయాకర్, ఒంటరి రాములు, శ్రీకాంత్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్త సైనికుడిలా శ్రమించాలి



**దుగ్గొండి, అక్టోబర్ 25, ప్రభాతవార్త**
రాభోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా ప్రతికార్యకర్త నిరంతరం కృషి చేయాలని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండలంలోని తిమ్మంపేట గ్రామంలో వివిధ పార్టీల నుండి దొంతి మాధవరెడ్డి సమక్షంలో పలువురు చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధినేత సోనియాగాంధీ ప్రవేశపెట్టిన ఆరు పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారన్నారు. గడప గడపకు మేనిఫేస్టోను తీసుకెళ్లి ప్రజలకు అవగాహన పరచాలన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్ధానాలను నెరవేర్చడంలో పాలకులు పూర్తిగా విఫలం అయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్లపెల్లి రవీందర్‌రావు, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు తోకల శ్రీనివాస్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఎర్రల్ల బాబు, గిన్నె నర్సింహస్వామి, సౌడారపు బాలయ్య, రొట్టె రమేష్, పెండ్యాల సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో భారీగా చేరికలు



**చెన్నారావుపేట, అక్టోబర్ 25, ప్రభాతవార్త**
మండలంలోని అవుసులతండా, కందిగడ్డ తండా గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీకి చెందిన 50 కుటుంబాలు బుధవారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వాళ్లందరికి ఎమ్మెల్యే సురేందర్‌రెడ్డి గులాబీ కండువాను కప్పి పార్టీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ చేస్తున్న అభివృద్ధి పనులు సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై ఎంతో మంది గులాబీ దళలో చేరడం జరుగుతుందన్నారు. అభివృద్ధి కావాలంటే బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని జనం బలంగా నమ్ముతున్నారన్నారు. ఈ నమ్మకంతోనే మండలంలోని తండాలు, గ్రామాల నుండి పార్టీలో చేరుతున్నారన్నారు. పార్టీలో చేరి పని చేసే కార్యకర్తలకు ఎల్లప్పుడు అండగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి జక్క అశోక్‌యాదవ్, స్థానిక సర్పంచ్, ఉపసర్పంచ్, మాజీ సర్పంచ్, గ్రామ పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ బాధ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## మోసపు మాటలతో మరోసారి మోసపోకండి

**- దొంతి మాధవరెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తున్న యువత**
**- కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరిన యువత**



**నర్సంపేట, అక్టోబర్ 25, ప్రభాతవార్త**
బిఆర్ఎస్ మోసపూరిత వాగ్ధానాలతో మరోసారి మోసపోవద్దని నర్సంపేట కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి దొంతి మాధవరెడ్డి అన్నారు. బుధవారం నర్సంపేట పట్టణంలోని పద్మశాలి గార్డెన్స్‌లో నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దొంతి మాధవరెడ్డి నాయకత్వంలో ఎస్‌కే షఫిక్, ఎండి సల్మాన్ ఆధ్వర్యంలో 150మంది యువకులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బైరి మురళి, ఎండి సర్వర్ ఆధ్వర్యంలో 150మంది యువకులు భారీ సంఖ్యలో 300 మంది చేరారు. ఈ సందర్భంగా దొంతి మాట్లాడుతూ ఓట్ల కొరకు ప్రజలకు మోసపూరిత మాటలు చెబుతూ ఎన్నికలల్లో గెలవడానికి బిఆర్ఎస్ నాయకులు డబ్బు సంచులతో ముందుకు వస్తున్నారని వారి మాటలు నమ్మి ప్రజలు మరోసారి మోసపోవద్దని అన్నారు. సోనియాగాంధీ 25 వేల కోట్ల మిగులు బడ్జెట్‌తో తెలంగాణ రాష్ట్రాన్ని ఇస్తే ఈ రోజు 5లక్షల 50వేల కోట్ల రూపాయలు అప్పుచేసి అప్పుల కుప్పగా రాష్ట్రాన్ని మార్చారని అన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించలేదని, రైతుబంధు పేరుతో వందల ఎకరాలు ఉన్న వారికి లక్షల రూపాయలు ఇస్తున్నారని, కౌలు రైతుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు నిరుద్యోగులకు, ఉద్యోగులను, రైతులను మహిళలను అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తూ మళ్లీ అధికారంలోపలికి రావడానికి కేసిఆర్ ప్రభుత్వం కుట్రలు చేస్తుందని అన్నారు. కేసిఆర్ కర్రు కల్చి వాత పెట్టే సమయం ఆసన్నమైందని ప్రజలకు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీల పథకాలు అమల్లోకి వస్తున్నాయని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని గద్దెదించడంలో ముఖ్యంగా యువకులు ముఖ్యపాత్ర వహించాలని పిలుపునిచ్చారు. యువత తలుచుకుంటే సాధ్యం కాదని ఏది లేదన్నారు. జరగబోయే శాసన సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిట్టితో గెలిపంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్లపెల్లి రవీందర్‌రావు, మాజీ మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, నర్సంపేట పట్టణ అద్యక్షులు బత్తిని రాజేందర్, నర్సంపేట మండల అధ్యక్షులు బానోతు లక్ష్మణ్‌నాయక్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఒర్సు తిరుపతి, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గుంటి ప్రకాష్, కౌన్సిలర్లు ఎలకంటి విజయ్‌కుమారన, మాజీ వైస్ ఎంపిపి చింతల సాంబరెడ్డి, పట్టణ మహిళా కాంగ్రెష్ అధ్యక్షురాలు నూనె పద్మ తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్దలతో అమ్మవారి శోభయాత్ర

**నర్సంపేట, అక్టోబర్ 25, ప్రభాతవార్త**
పట్టణంలోని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో శ్రీదేవి శరన్న వరాత్రుల సందర్భంగా చివరి రోజైన బుధవారం అమ్మవారిని భక్తిశ్రద్దలతో శోభయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్యసంఘం మహిళలు సాంప్రదాయకమైన కోలాటాలు, నృత్యాలతో అమ్మవారి ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సభ్యులు, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ములుగు వార్త

## శోభాయమానంగా దుర్గామాత శోభాయాత్ర



**ఏటూర్‌నాగారం, అక్టోబర్ 25, ప్రభాతవార్త:**
దేవి నవరాత్రులలో భాగంగా తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక పూజలందుకున్న దుర్గా మాత శోభా యాత్ర మండల కేంద్రంలో బుధవారం అంగరంగ వైభవంగా, కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు, చిన్నారులు కోలాటాలు, నృత్యాలు, డప్పు చప్పులతో,డీజే సౌండ్‌లతో అద్యాంతం భక్తజనం సందోహం నడుమ పండుగ వాతావరణంలో శోభాయాత్ర కొనసాగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దుర్గమ్మను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వివిధ కమిటీల వారు అమ్మవారికి 9రోజుల పాటు అలంకరించిన చీరలను ప్రధాన కూడళ్ల వద్ద వేలంపాటలు నిర్వహించారు. అనంతరం పవిత్ర గోదావరి నదీ తీరమైన ముళ్ల కట్ట వ ద్ద దుర్గమ్మ నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## 11 కిలోల గంజాయి పట్టివేత



**నెక్కొండ, అక్టోబర్ 25, ప్రభాతవార్త**
మండల కేంద్రంలో గల రైల్వే స్టేషన్‌లో అక్రమంగా రవాణా చేస్తున్న 11 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుంటున్నట్లు ఎస్ఐ జానిపాష ఒక ప్రకటణలో పేర్కొన్నారు. బుధవారం గోబింద బెహేర్ అనే ఒడిశాకు సంబందించిన వ్యక్తి 11 కిలోల గంజాయిని అక్రమ రవాణా చేస్తుండగా గంజాయితో పాటు అతని వద్ద నుంచి తన మొబైల్‌ను స్వాధీనపర్చుకున్నట్లు దీని విలువ 27500 ఉంటుందని పేర్కొన్నారు. నిందితుడిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు వారు పేర్కొన్నారు. ఈ దాడుల్లో సిబ్బంది ఎస్‌కే. రాకేష్, ఎండి.అన్వర్, అఫ్ఘాన్ తదితరులు ఉన్నారు.

## రక్తదాన శిబిరాన్ని తరలివెళ్లాలి

**గంగారం, అక్టోబర్ 25, ప్రభాతవార్త**
పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు నేపథ్యంలో జిల్లా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలోఈనెల 26న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న రక్తదాన శిబిరానికి గంగారం మండలం నుండి తరలి వెళ్లాలని ఎస్ఐ దిలీప్ కోరారు. రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తాన్ని ఇచ్చిన వారికి జిల్లా ఎస్పీ చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేయడం జరుగుతుందన్నారు. మండలంలో ఆసక్తి కలిగిన వారు, పోలీసు అభిమానులు పెద్దెత్తున తరలివెళ్లి శిబిరంలో పాల్గొనాలని ఆయన కోరారు.

# నాగజ్యోతి గెలుపుకు కార్యకర్తలు కృషిచేయాలి

**కేసిఆర్ పథకాలను ఇంటింటా ప్రచారం చేయాలి**
**కాంగ్రెస్‌దే కుటుంబ పాలన, బిఆర్ఎస్‌ది ప్రజా పాలన**
**బిఆర్ఎస్ వెంకటాపూర్ మండల అధ్యక్షులు రమణా రెడ్డి**
**బిఆర్ఎస్ మూడు మండలాల ఇంచార్జీ సాంబారి సమ్మారావు**



**వెంకటాపూర్, అక్టోబర్ 25, ప్రభాతవార్త :**
ములుగు బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి గెలుపుకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని మూడు మండలాల ఇంచార్జీ సాంబారీ సమ్మారావు అన్నారు. మండలంలోని గు ర్రంపేట గ్రామంలో మండట పార్టీ అధ్యక్షులు లింగాల రమణారెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన సమ్మారావు మాట్లాడుతూ కేసిఆర్ సంక్షేమ పథకాలు, మేనిఫెస్టో ను గడపగడపకు ప్రచారం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. నిరుపేద కుటుంబానికి చెందిన బడే నాగజ్యోతిని గెలిపించి సిఎం కేసిఆర్‌కు కానుకగా ఇవ్వాలని తెలిపారు. లింగాల రమణా రెడ్డి మాట్లాడుతూ కాంగ్రేస్ పార్టీ మొదటి నుండి ప్రజలను మభ్యపడుతూ అధికారం అనుభవిస్తూ అభివృద్ధిలో దేశాన్ని వెనక్కి నెట్టిందని అన్నారు. కాంగ్రేస్ పార్టీదే కుటుంబ పాలన అని, బిఆర్ఎస్ పార్టీది ప్రజా పాలన అని పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నాగజ్యోతికి ఈ సారి గత ఎన్నికల కంటే భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల సమన్వయ కమిటీ సభ్యులు గై అశోక్, చింతిరెడ్డి ప్రసాద్ రెడ్డి, మండల శ్రీధర్ రెడ్డి, నడగొట్టు సుదర్శన్ రెడ్డి, ఉమ్మడి సాంబయ్య, బాషబోయిన జ్ఞానేందర్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు రామిళ్ల రాజేందర్, మాజీ ఎంపీపీ పెరుక నర్సింగరావు, గరిగె రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో 50 కుటుంబాలు చేరిక



**చెన్నారావుపేట, అక్టోబర్ 25, ప్రభాతవార్త**
మండలంలోని ఎల్లయగూడెం గ్రామ శివారు (మాధవనగర్ కాలనీకి) చెందిన 50 కుటుంబాలు బిఆర్ఎస్‌కి రాజీనామా చేసి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు జినుకల కనుకమల్లు, చిప్ప ఈశ్వర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు కాబోయే ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నూతనంగా పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. గృహలక్ష్మితో ప్రతి మహిళకి ఇంటి యజమానురాలకి 2500 రూపాయలతో ఆర్థిక సాయం అందించే కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ చేపట్టిందన్నారు. ఇల్లులేని నిరుపేదలకు ఇంటి స్థలంలో ఇల్లు కట్టుకునేందుకు ఐదు లక్షల రూపాయల ఆర్థిక సాయం ఎస్సీ, ఎస్టీలకు ఆరు లక్షల వరకు అందిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో కాలేపాక కుమారస్వామి, పద్మ, రూపిక వెంకన్న, రజిత, మాసాని ప్రసంగి రూపిక, శ్రీనులతో పాటు మరికొందరు చేరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# టార్గెట్‌కు అనుగుణంగా మీటర్ సేల్స్ పెంచాలి: సీఎండి



**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:**
నిర్దిష్ణమైన ప్రణాళిక ప్రకారం టార్గెట్‌కు అనుగుణంగా మీటర్ సేల్స్ పెంచాలని ఎన్‌పీడీసీఎల్ విద్యుత్ భవన్ నక్కలగుట్ట సీఎండి అన్నమనేని గోపాల్‌రావు అన్నారు. బుధవారం డైరెక్టర్లు, వెంకటేశ్వరరావు, పి.గణపతి, సంధ్యారాణి, పి.మోహన్‌రెడ్డి, వి. తిరుపతిరెడ్డి, ఆదిలాబాద్, మంచిర్యాల నిర్మల్, ఆసిఫాబాద్, జిల్లాల ఎస్ఈలతో, డీఈలతో, ఎస్ఏవోలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిం చారు. ఈ సమీక్షా సమావేశంలో సీఎండి మాట్లాడుతూ నిర్దిష్టమైన ప్రణాళిక ప్రకారం టార్గెట్‌కు అనుణంగా మీటర్ సేల్స్ పెంచాల న్నారు. ఉద్యోగులు విధిగా హెడ్ క్వార్టర్స్‌లో ఉండాలన్నారు. వర్క్ ఆర్డర్స్ పూర్తి చేయ్యాల న్నారు. కాలిపోయిన, పనిచేయని మీటర్లను మార్చాలన్నారు. గిరివికాసం, హెచ్‌టి సర్వీసులు, వ్యవసాయ సర్వీసులను వెంటనే మంజూరు చేయ్యాలన్నారు. బ్రేక్ డౌన్స్ అంత రాయాలు లేకుండా సత్వర చర్యలు తీసుకోవాల న్నారు. లైనట్ల పాట్రోలింగ్ చేపట్టాలన్నారు. సబ్‌స్టేషన్ మేయింటేనెన్స్ ఎప్పటికప్పుడు నిర్వర్తించాలన్నారు. ట్రాన్స్ఫా ర్మర్ల రోలింగ్ స్టాక్ పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఐటిడిఏ ద్వారా అభివృద్ధి లేని ఆదివాసీలు..!

**-సాగునీటి సమస్యపై పట్టింపులేని అధికారులు -బోర్ల నిర్మాణంలో ఏడాది గడిచినా పనులేవి ? -గ్రామాల్లో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా నిర్లక్ష్యం -పాలకమండలి నిర్వహణలో పట్టింపులేనట్లుగా నిర్వహణ**



**మేడారం ప్రభాతవార్త :**
ఐటిడిఏ ద్వారా ఆదివాసీల అభివృద్ధి లేదని ఆరోపణలు వస్తున్నాయి. గ్రామాలు ప్రగతి లోకి వస్తున్నాయని, గిరిజన సంఘాలు కలలు కనేది. కానీ ఆఫీసులో ఏండ్ల తరబడి పనిచేస్తూ ఇక్కడే పాతుకుపోయి పనిచేస్తున్న వివిధ శాఖల అధికారుల వలన నిర్లక్ష్యానికి గురవుతుందని అంటున్నారు. గడిచిన పదేండ్ల కాలంగా పనులన్ని పడకేసాయని విమర్శలు వస్తున్నాయి. ఏ గ్రామానికి వెళ్ళినా ఏమున్నది గర్వకారణం చెప్పుకోవడానికి అనేవిధంగా ఉంది. ప్రతి మండలంలో త్రాగునీటి వనరులు ఉన్నప్పటికి వాటిని నిలువ చేసే పనులు చేపట్టకవదిలేస్తున్నారు. వాగుల నీళ్ళు వృధాగా పోతున్నాయి. ఈ నీళ్ళకు ఆనకట్ట కట్టడం లేదు. వేలాది ఎకరాలు నీళ్ల లేక సాగు కోల్పోతు న్నాయి. దీంతో పంటలు పండక వందలాది ఎకరాలు బీర్లుగా మారుతున్నాయి. వ్యవసాయం మీద ఆదారపడిన ఎన్నో కుటుంబాలు ఇబ్బం దులు పడుతున్నారు. ఇదిలా ఉండగా చాలా గ్రామాల్లో రోడ్లు అభివృద్ధి లేవు. మట్టి రోడ్లే ఉన్నాయి. కోట్లాది రూపాయలను ప్రభుత్వాలు గిరిజన గ్రామాల రోడ్ల అభివృద్ధికి పనులు చేపట్టమని ఆదేశాలు ఉన్నాయి. ఇంజనీరింగ్ అధికారులు ఆఫీసుకే పరిమితం అవుతున్నారని, గ్రామాలను సందర్శించడం లేదని ఆరోపిస్తున్నారు. ఆదివాసీ గ్రామాల్లో రోడ్లు అదేవిధంగా ఉన్నాయి. రోడ్ల మరమ్మత్తులు లేవు. వర్షాకాలం బురద రోడ్లుతో అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పట ికైనా ఐటిడిఏ ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఆదీవాసీల పట్ల చిత్తశుద్ధితో పనిచేయాలని కోరారు. లేకపోతే వెల్ఫేర్ కమీషనర్ దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు.

# జనగామ వార్త

# పార్టీకి కార్యకర్తలే పట్టుగొమ్మలు

- పథకాలను ప్రజలకు వివరించాలి
- బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లారాజేశ్వర్‌రెడ్డి

*జనగామ, అక్టోబరు 25 ప్రభాతవార్త :*

రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయానికి పార్టీ కార్యకర్తలే పట్టుకొమ్మలని జనగామ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం నియోజకవర్గ కేంద్రంలోని సిద్దిపేట రోడ్డువైపు ఉన్న ఉషోదయ ఫంక్షన్‌హాల్‌లో చేర్యాల, కొమురవెల్లి మండల పార్టీ అధ్యక్షులు అధ్యక్షతన మండల ముఖ్యనాయకులతో సమావేశం నిర్వహించారు.



ఈసందర్భంగా నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథిగా పల్లా రాజేశ్వర్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఈసందర్భంగా బీఆర్ఎస్ పార్టీ సర్కారు చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి వాహనం తనిఖీ చేసిన పోలీసులు

*జనగామ టౌన్, అక్టోబరు 25 ప్రభాతవార్త :*



జనగామ జిల్లాకేంద్రంలోని పెంబర్తి వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద ఏసీపీ కె.దేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వాహనాల తనిఖీలో భాగంగా బుధవారం పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి పంపించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో జనగామ ఎస్ఐలు, పోలీసు సిబ్బందితోపాటు బీఎస్ఎఫ్ బలగాలు పాల్గొన్నాయి.

## మంత్రి ఎర్రబెల్లి సమక్షంలో పలువురి చేరిక

*దేవరుప్పుల, అక్టోబరు 25 ప్రభాతవార్త :*




దేవరుప్పుల మండలం లక్ష్మణ్‌తండా, ఎంసీ తండాలకు చెందిన పలువురు మండలపార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్‌గౌడ్, జిల్లా నాయకులు పల్లా సుందర్ రామిరెడ్డి ఆధ్వర్యంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సమక్షంలో పాలకుర్తిలోని ఓ కార్యక్రమంలో బుధవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా మంత్రి వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో భాస్కర్, లింగ్యా, రెడ్యా, సునీత, విజయ, కవిత, సునీత, సోమ్లా, నాజి, లక్ష్మీ, జ్యోతి, సరిత, హెమ్లా తదితరులు ఉన్నారు. కృష్ణమూర్తి, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పొట్టిగుట్టలో నూతన కాంగ్రెస్ యూత్ కమిటీ ఎన్నిక

*దేవరుప్పుల, అక్టోబరు 25 ప్రభాతవార్త :*



దేవరుప్పుల మండల పొట్టిగుట్ట గ్రామ పంచాయతీ కాంగ్రెస్‌పార్టీ యూత్ కమిటీని మండలపార్టీ అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి ఆదేశాల మేరకు గ్రామ కమిటీ అధ్యక్షుడు నరసింహ జూనియర్ కాంగ్రెస్‌పార్టీ మాజీ ఎంపీటీసీ వీర్యనాయక్ ఆధ్వర్యంలో బుధవారం పొట్టిగుట్ట తండా గ్రామ పంచాయతీలో కాంగ్రెస్ యూత్ కమిటీని ఎన్నుకున్నారు. యూత్ అధ్యక్షుడుగా జాటోతు వినోద్, ఉపాధ్యక్షుడుగా ధరావత్ మహేందర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, సభ్యులు పాల్గొన్నారు.

## బీజేపీ టికెట్‌పై రాష్ట్రపార్టీకి మెమోరాండం ఇవ్వడానికి తరలిన బీజేపీ నేతలు

*జనగామ, అక్టోబరు 25 ప్రభాతవార్త :*



జనగామ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా జిల్లా అధ్యక్షులు దశమంత్‌రెడ్డిపేరు ప్రస్తావన రావడంతో నైరాశ్యానికి గురైన బీజేపీ కార్యకర్తలు బుధవారం బచ్చన్నపేట మండలం తమ్మడపల్లి గ్రామంలో పెద్దఎత్తున కార్యకర్తలు, నాయకులు బీసీ సంఘాలు అత్యవసర సమావేశం ఏర్పాటు చేసుకుని బేజాడి బీరప్ప అభ్యర్థిత్వాన్ని పార్టీ అధిష్ఠానం మరోసారి పునరాలోచించాలని కార్యకర్తల అభీష్టానానికి నాయకుల మాటకు విలువనిచ్చి బేజాడి బీరప్పను అభ్యర్థిగా ప్రకటించాలని అధిష్టానానికి విజ్ఞప్తిచేశారు. పార్టీ అభివృద్ధికోసం క్షేత్రస్థాయిలో బేజాడీ బీరప్ప సేవలు జనగామ ప్రజానీకానికి తెలుసు అని, కేవలం లాబీయింగుల ద్వారా కేవలం టికెట్ తెచ్చుకున్న దశమంత్‌రెడ్డికి కనీసం గ్రామాల పేర్లు, కార్యకర్తలు కూడా తెలియదన్నారు. ఎట్టి పరిస్థితుల్లో కూడా ఆయన అభ్యర్థిత్వాన్ని ఒప్పుకునే ప్రసక్తే లేదని బీజేపీ శ్రేణులు భగ్గుమంటున్నాయి. త్వరలో తమ కార్యాచరణ ప్రకటిస్తామని అవసరమైతే రాష్ట్రపార్టీ దృష్టికి కూడా ఈవిషయమై కలుస్తామని కరాఖండిగా చెబుతున్నారు. కార్యక్రమంలో వివిధ మండలాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, బూత్ కమిటీ కన్వీనర్లు, గ్రామశాఖ అధ్యక్షులు వివిధ మోర్చాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

## కురుమలకు ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలని గన్‌పార్క్‌వద్ద నిరసన

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

అసెంబ్లీ ముందు అమరవీరుల స్థూపం వద్ద కురుమ యువచైతన్య సమితి ఆధ్వర్యంలో కురుమలకు అన్నిపార్టీలు ఎమ్మెల్యే టికెట్లు ఇవ్వాలని బుధవారం నిరసన తెలియచేశారు. ఈసందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు గొరిగె నర్సింహ కురుమ మాట్లాడుతూ బీసీలకు పెద్దపీట వేస్తామని చెప్పిన బీజేపీ కురుమలకు ఒక్క టికెట్ ఇవ్వకపోవడం విడ్డూరం అన్నారు. కురుమలకు టికెట్లు ఇవ్వకుంటే బీజేపీ సభలలో నల్లజెండాలతో నిరసన చెబుతామని అన్నారు. కార్యక్రమంలో కెవైసీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మె మహేందర్ కురుమ, రాష్ట్ర కార్యదర్శి కోళ్ల రమేష్ కురుమ, జిల్లా అధ్యక్షులు బందారు శ్రీశైలం కురుమ, రాజ్‌కుమార్, కెవైసీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బీర్ల శ్రీనివాస్ కురుమ, ఉబ్బటి సత్యం, జోగు సోమయ్య, కట్ల సాయికుమార్, చిందం రాజ్, కేవైసీఎస్ జిల్లా కార్యదర్శి ఉబ్బటి సత్యం, మిర్యాల సాయికుమార్, గౌడిచర్ల శ్రీశైలం, భోజన సాయిరాం ఒక్క కన్నీతదితరులు పాల్గొన్నారు.



## నియోజక వర్గంలో బీఆర్ఎస్‌పార్టీ ఆత్మీయ సమావేశం

*చిల్పూర్, అక్టోబరు 25 ప్రభాతవార్త :*



సీఎం కేసీఆర్‌ను విమర్శించే స్థాయి కాంగ్రెస్‌పార్టీ నేతలకు లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి అన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్‌లో బీఆర్ఎస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ తెలంగాణలో సంక్షేమ పథకాలు కాంగ్రెస్‌పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రంలో అమలు అవుతున్నట్లయితే ఎన్నికలనుంచి విరమించుకుంటానని సవాల్ విసిరారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు ఉన్నాయన్నారు. నియోజకవర్గ మేనిఫెస్టోను తయారు చేస్తున్నామని, ఈనెల 28న స్టేషన్‌ఘన్‌పూర్‌లో బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమావేశం జరుగుతుందని, సమావేశానికి ముఖ్య అతిథిగా వైద్యఆరోగ్యశాఖ మంత్రి టి.హరీష్‌రావు, జిల్లా మంత్రులు దయాకర్‌రావురావు, సత్యవతిరాథోడ్, శాసనమండలి వైస్ చైర్మన్ బండా ప్రకాష్, చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్, ఎంపీ పసునూరి దయాకర్, ఎమ్మెల్యేలు రాజయ్య, అరూరి రమేష్, ఎమ్మెల్సీలు పల్లారాజేశ్వర్‌రెడినడ, పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, మేయర్ గుండు సుధారాణి, సంగారెడ్డి సుందర్‌రాజ్, జడ్పీచైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి తదితరులు హాజరవుతున్నారన్నారు. సమావేశంలో జిల్లా పార్టీ అధ్యక్షులు, జడ్పీచైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి, బీఆర్ఎస్‌పార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్నేహితురాలి కుటుంబానికి అండగా నిలిచిన తోటిమిత్రులు

*దేవరుప్పుల, అక్టోబరు 25 ప్రభాతవార్త :*



దేవరుప్పుల మండలం కామారెడ్డిగూడెంలోని జిల్లా ప్రజాపరిషత్ సెకండరి పాఠశాలలో 2006-07 పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన యాదాద్రి భువనగిరి జిల్లా, గుండాల మండలం బండకొత్తపల్లి గ్రామానికిచెందిన బొల్లోజు శోభారాణి కొడకండ్ల మండలం ఏడునూతుల గ్రామానికి చెందిన వెంకటచారితో వివాహం కాగా, ఐదునెలల క్రితం శోభారాణి మరణించగా విషయం తెలుసుకున్న తోటిమిత్రులు బుధవారం వారి ఇంటికి వెళ్లి శోభారాణి కుమార్తెకు రూ.50వేలు అందచేసి వారి మనవత్వాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో కోనేటి యాకస్వామి, బురుగు ప్రవీణ్, గంగాపురం హరీష్, రాధిక తదితరులు పాల్గొన్నారు.

# పన్నుల సేకరణ వేగవంతం చేయండి

### జిడబ్ల్యుఎంసి కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా

### సర్కిళ్ల వారీగా పన్నులు, టిఎస్‌బిపాస్, దస్త్రాల పరిష్కణలపై అధికారులతో సమీక్ష



**పోచమ్మ మైదాన్, అక్టోబర్ 25, ప్రభాతవార్త**

నగరంలో పన్నుల సేకరణలో వేగవంతం పెంచి నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించాలని జిడబ్ల్యుఎంసి కమిషనర్ షేక్ రిజ్వానా బాషా అధికారులను ఆదేశించారు. బుధవారం జిడబ్ల్యా ఎంసి ప్రధాన కార్యాలయంలో జరిగిన సమావేశంలో సర్కిళ్ల వారీగా పన్నుల సేకరణ, టిఎస్‌బిపాస్, దస్త్రాల పరిష్కరణ, మ్యుటేషన్, ట్యాక్స్ ఏషన్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 2023-24 ఆర్థిక సంవత్సరానికి రూ. 98.21 కోట్ల పన్ను వసూలు లక్ష్యం కాగా ఇప్పటి వరకు కేవలం 34.21 కోట్ల రూపాయలు వసూలు చేశారని మిగిలిన పన్నుల సేకరణ లక్ష్యాన్ని సాధించేందుకు ప్రణాళికా బద్దంగా కృషి చేయాలన్నారు. ఆస్తి పన్నుతో పాటు వాటర్ పన్నులపై శ్రద్ధ వహించాలన్నారు. ఆర్ఐల వారీగా పన్నుల సేకరణ లక్ష్యాన్ని విధించడం జరిగిందని, పక్షం రోజుల్లో పురోగతి సాధించని పక్షంలో వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు. 100 బడా బకాయిదారులపై ప్రత్యేక శ్రద్ధ వహించిన ఇప్పటి నుండే పన్నులు వసూలు చేయాలని తెలిపారు. ఎన్నికల విధులకు సమాంతరంగా విధులు నిర్వర్తిస్తూ రెవెన్యూ సిబ్బంది క్షేత్రస్థాయిలో ఇన్స్పెక్టర్లు పర్యవేక్షించాలని ఆదేశించారు. మహానగర పరిధిలో క్షేత్రస్థాయిలో రెవెన్యూ సిబ్బంది మ్యుటేషన్ అయిన కొత్త గృహాలను గుర్తించి అస్సెస్మెంట్, రివైజ్డ్ టాక్స్ వేసి బల్దియా ఆదాయం పెరిగే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సిటిజన్ చార్టర్‌ను పటిష్టంగా అమలు చేస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఖాళీ స్థలాలకు ఇంటి నెంబర్లు కేటాయింపు, ఆస్తి పేరుమార్పిడి, బైఫర్కేషన్, కొత్త అస్సెస్మెంట్ తదితర విజ్ఞాపనలు, వినతులు, సమస్యలను గడువులోగా పరిష్కరణ జరిగే విధంగా రెవెన్యూ ఆఫీసర్లు, ఉప కమిషనర్‌లు పర్యవేక్షించాలన్నారు. ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అక్రమాలు అనుమతి లేని గృహ నిర్మాణాలు జరగకుండా చైన్‌మెన్‌లు నిత్యం క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు. టిఎస్‌బిపాస్‌లో పెండింగ్‌లో లేకుండా దస్త్రాలు సకాలంలో పరిష్కరించాలని సూచించారు. ఈ సమీక్షలో అదనపు కమిషనర్ అనిసూర్ రషీద్, సిపి వెంకన్న, ఉప కమిషనర్‌లు రవీందర్, కృష్ణారెడ్డి, ఎసిపిలు, పట్టణ ప్రణాళిక అధికారులు, ఐటి మేనేజర్ రమేష్, ఆర్ఓలు, ఆర్ఐలు, చైన్‌మెన్లు తదితరులు పాల్గొన్నారు.




## వరంగల్ వాసికి దక్కిన అరుదైన గౌరవం

### తాళ్లపల్లి రవికుమార్‌కు ఓయూ డాక్టరేట్

**పోచమ్మ మైదాన్,అక్టోబర్ 25, ప్రభాతవార్త**



గ్రేటర్ వరంగల్ మహానగరం 12వ డివిజన్ దేశాయిపేట కల్యాణి నగర్‌కు చెందిన తాళ్లపల్లి రవికుమార్ డీప్ సెంటిమెంట్ అనాలసిస్ మెథడ్స్ యూసింగ్ మిషన్ లెర్నింగ్ ఫర్ ఎక్స్‌ట్రాక్షన్ ఆఫ్ బ్రాండ్ వాల్యూ ఫర్ వేరియస్ కాసుమర్ ప్రొడక్ట్ అనే అంశంపై చేసిన పరిశోధనకు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సబెక్ట్ అండర్ ద సియూసి డిపార్టుమెంట్ ఉస్మానియా యూనివర్శిటీ వారు రవి కుమార్‌కు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసి సత్కరించారు. ప్రస్తుతం రవికుమార్ కరీంనగర్ జిల్లాలోని వాగేశ్వరి ఇంజనీరింగ్ కళాశాలలోని కంప్యూటర్ సైన్సు విభాగంలో అసిస్టెంట్ ప్రొపెసర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ సుల్తానాపూర్ జెఎన్‌టియూ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ క ళాశాల ప్రిన్సిపాల్ ప్రొపెసర్ జి.నరసింహ పర్యవేక్షణలో తన పరిశోధనను పూర్తి చేసినట్టు తెలిపారు. రవికుమార్‌కు గౌరవ డాక్టరేట్ రావడం పట్ల ఆయన తల్లిదండ్రులు శ్రీరాములు, శ్రీలక్ష్మి, భార్య డాక్టర్ పల్లవి, కుమారుడు మాస్టర్ కృతిక్‌తో పాటు ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం (జిటిఎ) వరంగల్ జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి ప్రకావ్ గౌడ్, తాళ్లపల్లి వెంకట్ (యుఎస్ఎ), తాళ్లపల్లి రాకేష్ (యుఎస్ఎ) సదానందం, విజయ, కల్యాణి నగర్ వాసులు, వాగేశ్వరి కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్, అధ్యాపకులు, ఆయనకు ఆత్మీయ శుభాకాంక్షలు తెలిపారు.

## ఇందిరమ్మ రాజ్యం వస్తేనే పేదోళ్ల కల సాకారం

### తూర్పులో ఎగిరేది కాంగ్రెస్ జెండానే..

### నియోజకవర్గంలో పర్యటించిన కొండా సురేఖ, మురళీధర్‌రావు

**పోచమ్మ మైదాన్,అక్టోబర్ 25, ప్రభాతవార్త**

మళ్లీ కాంగ్రెస్ పాలన వస్తేనే ఇందిరమ్మ రాజ్యం వచ్చి బడుగు, బలహీన వర్గాలు నిరుపేదల కలలు సాకారం అవుతాయని మాజీ మంత్రి కొండా సురేఖ అన్నారు. బుధశారం వరంగల్ తూర్పు నియోజకవర్గంలో మాజీ మంత్రి సురేఖమ్మ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు గడపగడపకు కాంగ్రెస్ అనే కార్యక్రమంలో భాగంగా చంద్రవదన్ కాలనీ, జెబి నగర్, ఆర్ఎస్ నగర్, రామాలయం టెంపుల్ ఏరియా, చింత్ పుప్పాల గుట్ట, శివనగర్ ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించారు. మాజీ మంత్రి కొండా సురేఖకు ఇటీవల ప్రమాదంలో గాయాలైనప్పటికి ఏమాత్రం లెక్క చేయకుండా గడపగడపకు తిరుగుతూ తెలంగాణ రాష్ట్రానిన ఇచ్చిన సోనియా గాంధీ ఇటీవల ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను ఇంటి ఇంటి ప్రచారంలో భాగంగా అందరికీ సులభంగా అందరికీ అర్థమయ్యేలా పథకాలను వివరిస్తూ ప్రతి కాలనీలో గడపగడపకు తిరుగుతూ ప్రజలను కలుస్తూ ప్రతి కుటుంబాన్ని అప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో వరంగల్ తూర్పు నియోజకవర్గంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నపుడు చేసిన అభివృద్ధి పనులే తప్ప ఇపుడు ఉన్న ఎమ్మెల్యేకు నియోజవర్గాన్ని అభివృద్ధి చేయడంలో పట్టింపు లేదని, కబ్జాలు, కమీషన్ల మీద ఉన్న శ్రద్ధ వరంగల్ తూర్పు ప్రజలపై లేదనిపిస్తుందన్నారు. అభివృద్ధిని గాలికి వదిలేసి కేవలం తన ఆస్తులు పెంచుకోవడంలోపైనే దృష్టి అంతా ఉందని ఎద్దేవా చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ జోరులో ఉందని, అధికారంలోకి రావడం ఖాయమన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో అభివృద్ధిని పక్కదోవ పట్టించి యువతకు, ప్రజలకు మాయ మాటలు చెప్పి ప్రలోభాలకు గురి చేస్తున్నారని అన్నారు. ప్రజలు బిఆర్ఎస్ నాయకులు చేస్తున్నటువంటి అరాచకాలను నిశితంగా పరిశీలిస్తున్నారని, బిఆర్ఎస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి రానున్న ఎన్నికలకు సిద్ధం అవుతున్నారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ఊహించని భారీ మెజార్టీతో గెలిచేది కాంగ్రెస్ పార్టీయేనని అన్నారు. కాంగ్రెస్‌కు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సురేఖ కోరారు. కాంగ్రెస్ గెలుపు కోసం ప్రతి క్కరూ కంకణ బద్ధులై ఉండాలన్నారు. ప్రతి ఒక్కరికి కొండా దంపతులు అండగా ఉంటారని ఎలాంటి ఆపద సమయాల్లోనైనా తోడుగా ఉంటామని మీరే మా కుటుంబమని, కార్యకర్తలే కుటుంబ సభ్యులని కొండా ములీధర్‌రావు అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్ని డివిజన్ల అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు, కార్యకర్తలు, కొండా అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.





## ఎన్నికల కంట్రోల్ రూంను తనిఖీ చేసిన




## కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిణి పి.ప్రావీణ్య

**పోచమ్మ మైదాన్,, ప్రభాతవార్త**

కలెక్టరేట్‌లోని ఎన్నికల కంట్రోల్ రూమ్‌ను కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిణి పి.ప్రావీణ్య బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కంట్రోల్ రూమ్‌కు వచ్చే ఫిర్యాదులను, చేపడుతున్న చర్యలను పరిశీలించారు. సివిజల్ యాప్, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా వస్తున్న ఫిర్యాదులు, పరిష్కార వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు సి విజిల్ యాప్ ద్వారా 23 ఫిర్యాదుల రాగా పరిష్కరించినట్టు, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా 77 కాల్స్ వచ్చినట్టు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. వచ్చిన ప్రతి ఫిర్యాదును సంబంధిత అధికారి ద్వారా పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. కంట్రోల్ రూంలో ప్రదర్శించిన రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారుల, ఎంసిసి, ఎఫ్ఎస్టి, ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్ వివరాలు, సంప్రదించాల్సిన నెంబర్లతో సహా ఉన్న వివరాలను ఈ సందర్భంగా కలెక్టర్ పరిశీలించారు. అన్ని విభాగాల నోడల్ బృందాలు సమన్వయంతో నివేదికలు సకాలంలో ఎలక్షన్ కమిషన్‌కు సమర్పించేలా చర్యలు తీసుకోవాలని కంట్రోల్ రూం అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి జిల్లా రెవెన్యూ అధికారి వాసు చంద్ర, పరిపాలనా అధికారి శ్రీకాంత్ పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్‌ను పటిష్టంగా అమలు చేయాలి



**మహబూబాబాద్, అక్టోబర్25, ప్రభాతవార్త**

మహబూబాబాద్ జిల్లాలో ఎన్నికల కోడ్‌ను పక్కాగా అమలు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో జిల్లా ఎస్పి సంగ్రామ్‌సింగ్‌జి పాటిల్‌తో కలసి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలుపై ఎన్నికల ప్రత్యేక నోడల్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఏదైనా సందేహాలు ఉన్నట్లైతే అట్టి విషయాన్ని తమ దృష్టికి తీసుకరావాలన్నారు. సి.విజిల్ ద్వారా వచ్చిన సమస్యలను నిర్ణిత సమయంలో పరిష్కారం చేసేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. రాజకీయ పార్టీలు ప్రచారంలో భాగంగా ఎన్నికల నియమావళిని అనుసరిస్తూ అనుమతులతో కూడిన ప్రచార సామాగ్రి, పంపిణీ చేసే కరపత్రాలతో ప్రచారం నిర్వహించాలని అందుకు విరుద్ధంగా ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు వ్యవహరించినట్లైతే అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో, పోలింగ్ కేంద్రాలలో ఉన్న శిలాఫలకాలపై ప్రజాప్రతినిధులకు సంబందించిన ఫొటోలు, వివరాలపై తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జిల్లా ఎస్పి సంగ్రామ్‌సింగ్‌జి పాటిల్ మాట్లాడుతూ.. అధికారులు ప్రణాళికబద్ధంగా పనిచేసి ఎన్నికల నియమావళిని అనుసరిస్తూ ఎన్నికల కోడ్ పకడ్బందీగా అమలు జరిగేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి చెన్నయ్య, మహబూబాబాద్ డిఎస్పి సత్యనారాయణ, ఆర్‌వోలు అలివేలు, నర్సింహరావు, ఎంసిసి నోడల్ అధికారి నర్మద, వివిధ మండలాల ఎన్నికల నోడల్ అధికారులు, ఎలక్షన్ సూపరింటెండెంట్ పవన్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం మనందరి బాధ్యత

**- జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్**

**కొత్తగూడెం క్రైం, అక్టోబర్ 25 - ప్రభాతవార్త:**

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ (ఫ్లాగ్ డే) కార్యక్రమాల్లో భాగంగా అక్టోబర్ 21 నుంచి 30వ తేదీ వరకు పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుంది. ఇందులో భాగంగానే బుధవారం సైకిల్ ర్యాలీని నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. లక్ష్మీదేవిపల్లి సెంట్రల్ పార్కు నుంచి ప్రారంభమయ్యాయి. ఇల్లెందు క్రాస్‌రోడ్ వద్ద యూ టర్న్ తీసుకొని రైల్వే స్టేషన్, బస్టాండ్ పోస్టాఫీస్ సెంటర్ నుంచి విద్యానగర్ కాలనీ బైపాస్ వద్ద యూ టర్న్ తీసుకొని మరలా పోస్టాఫీస్ సెంటర్ నుంచి సింగరేణి హెడ్డాఫీస్, గోధుమవాగు బ్రిడ్జి మీదుగా రామవరం, 2 టౌన్ పోలీస్ స్టేషన్ నుంచి రుద్రంపూర్ పార్కు వరకు సాగింది. ఈ సైకిల్ ర్యాలీలో సుమారు 150 మంది పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. రానయలీ ముగిసిన అనంతరం ర్యాలీలో పాల్గొన్న ప్రతీ



ఒక్కరికీ పోలీస్ అమరవీరుల స్మారక మెడల్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ఎంతమంది పోలీస్ అమరవీరుల త్యాగాల ఫలితంగానే ఈరోజు మనం స్వేచ్ఛా వాయువులను పీల్చగలుగుతున్నామని అన్నారు. వారందరినీ స్మరించుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు. ప్రతీరోజు ఏదో ఒక వ్యాయామం చేయడం ద్వారా ప్రతీ ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు అన్నారు. ఉత్సాహంగా ఈ సైకిల్ ర్యాలీలో పాల్గొన్న అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ సాయిమనోహర్, ఏఎస్పీ భద్రాచలం పరితోష్ పంకజ్, ఏఆర్ అడిషనల్ ఎస్పీ విజయ్‌బాబు, సీఆర్‌పీఎఫన అధికారులు రితేష్



తాకూర్, సెంటిల్ కుమార్, కమల్ వీర్ యాదవ్, రజిత, సందీప్‌రెడ్డి, 6వ బెటాలియన్ అడిషనల్ కమాండెంట్ అంజయ్య, డీఎస్పీలు రెహమాన్, వెంకటేష్, రాఘవేంద్రరావు, రమణ మూర్తి, మల్లయ్య, స్వామి, సీతారాం, సీఐలు, ఎసైనసలు పాల్గొన్నారు.

# ఎన్నికలు సజావుగా జరిగేలా పని చేయాలి

**-మావోయిస్టు కదలికలపై ప్రత్యేక నిఘా పెట్టాలి**

**: జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్.జి**

**మణుగూరు/కొత్తగూడెం క్రైం, ప్రభాతవార్త, అక్టోబర్ 25 :**



సార్వత్రిక ఎన్నికలు సజావుగా జరిగేందుకు ఏజెన్సీ ప్రాంతాల్లో పని చేసే పోలీసు అధికారులు అప్రమత్తంగా పని చేయాలని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్.జి అన్నారు. ఆయన బుధవారం ఓఎస్డీ టి.సాయిమనోహర్‌తో కలిసి పినపాక నియోజకవర్గంలోని గుండాల, కరకగూడెం, ఏడూళ్లబయ్యారం పోలీస్ స్టేషన్లను అకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ఆయా పోలీస్‌స్టేషన్ల పరిధిలోని ప్రజల ప్రస్తుత స్థితిగతులు, పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లోని ప్రజలు తమ ఓటు హక్కు నిర్భయంగా వినియోగించుకునేలా వారి ధైర్యం కల్పించాలన్నారు. మావోయిస్టు కదలిక లపై నిఘా ఏర్పాటు చేసుకుని ఎప్పటికప్పుడు జాగ్రత్తలు పాటించాలన్నారు. అనంతరం సార్వత్రిక ఎన్నికల నిమిత్తం ఏడూళ్ల బయ్యారంలో ఏర్పాటు చేసిన అంతర్ జిల్లా చెక్‌పోస్ట్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు డీఎస్పీ ఎస్వీ రాఘవేంద్రరావు, ఆయా పోలీస్ స్టేషన్ల సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.



# రంగులతో వస్తారు నిలదీయండి

**- ఆలోచించి ఆదరించండి.. అభివృద్ధికి ఓటెయ్యండి**

**- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే వనమా**

**పాల్వంచ రూరల్, అక్టోబర్ 25 - ప్రభాతవార్త:**

రంగురంగుల వేషాలతో ముఖాలకు రంగేసుకొని మనసులోని ఒకటి పెట్టుకొని ప్రజల్లోకి కొన్ని పార్టీలు రాబోతున్నాయని పార్టీల నాయకఉలు నియోజకవర్గంలోని గ్రామాల్లో అడుగుపెట్టగానే ఏమీ గ్రామాలకు వారు ఏం చేశారో అడుగుతూ నిలదీయాలని కొత్తగూడెం బీఆర్‌ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ప్రజలకు పిలుపునిచ్చారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా వనమా ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ప్రచారంలో భాగంగా బుధవారం కొత్తగూడెం నియోజకవర్గం పాల్వంచ మండలంలోని దంతెలబోర, గంగాదేవి గుప్ప, బంద్రుగొండ, సంగం, దంతెలబోర ఎస్సీ కాలనీ, నారాయణరావుపేట, రేపల్లె, భోజ్యతండా, నాగారం తదితర ప్రాంతాల్లో విస్త్ర ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో జరిగిన సభల్లో వనమా మాట్లాడారు. అభివృద్ధిని చూసి ఓటేయాలని, ఇదేరా పార్టీల మాయామాటలకు మోసపోవద్దని ఈ సందర్భంగా ప్రజలకు పిలుపునిచ్చారు. నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృదినద చేశానని, చేస్తున్నానని, తాను జీవించి ఉన్నంతకాలం నియోజకవర్గ అభివృద్ధి తన లక్ష్యమన్నారు. ఆలోచించి తనను ఆదరించాలని అభివృద్ధికి ఓటేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో తిరిగి మూడోసారి బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఏర్పడుతుందని, ప్రభుత్వం ఏర్పడగానే వృద్ధుల పింఛన్‌ను రూ.2 వేలు నుంచి రూ. 3 వేలకు, వికలాంగుల పెన్షన్ రూ.4 వేలు నుంచి రూ.5 వేలకు పెంచనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీస్‌లో ఈఎంటీ ఉద్యోగ నియామకాలు

**కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 25 - ప్రభాతవార్త:**

హైదరాబాద్‌లో నడుస్తున్న 108 వాహనాల్లో ఈఎంటీగా పనిచేసేందుకు ఆసక్తి ఉన్న వారి కోసం ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీస్ సంస్థలో ఈఎంటీ ఉద్యోగ నియామకాలకు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని, ఆసక్తి ఉన్న వారు ఈ నెల 26వ తేదీ గురువారం ఉదయం 10 గంటలకు రామవరం ఎంసీహెచ్‌లో ఇంటర్వ్యూలకు హాజరుకావాలని ఉమ్మడి జిల్లాల ప్రోగ్రాం మేనేజర్ భూమా నాగేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఈటీ ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ ఉద్యోగానికి 20 నుంచి 30 సంవత్సరాల వయస్సు ఉన్న వారు డిప్లమా ఇన్ ఈఎంటీ చేసి ఉండాలని, బీఎస్సీ లైఫ్ సైన్స్, బీఎస్సీ నర్సింగ్, జీఎన్ఎం, బీ ఫార్మసీ, డీ ఫార్మసీ, ఏఎన్ఎంలు చేసిన వారు అర్హులని అన్నారు. మరింత సమాచారం కోసం 9121003246 నంబర్‌కు సంప్రదించాలని కోరారు.

# ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన అధికారులు

**- హడావుడిగా సీసీ రోడ్డు పనులు**

**- పనులను నిలిపివేసిన ఎంపీడీవో**

**పాల్వంచ రూరల్, అక్టోబర్ 25 - ప్రభాతవార్త:**

రాష్ట్రంలో వచ్చేనెల 30వ తేదీన శాసనసభ ఎన్నికలు జరగనున్న దృష్ట్యా రాష్ట్ర వ్యాప్తంగా ఎలక్షన్ కోడ్ అమలులో ఉంది. దీంతో ఎలాంటి అభివృద్ధి పనులు, శంకుస్థాపనలు, ప్రారంభోత్స వాలు చేయకూడదు. కానీ తాజాగా జిల్లాలో ఎన్నికల కోడ్‌ను అధికారులు ఉల్లంఘించారు. పాల్వంచ మండలంలోని జగన్నాథపురం గ్రామంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నా కానీ అధికారులు మాత్రం హడావుడిగా సీసీ రోడ్డును వేయించే పనుల్లో నిమగ్నమయ్యారు. గుట్టు చప్పుడు కాకుండా గ్రామాలో అంతర్గత రోడ్లు వేస్తున్నట్లు తెలియడంతో అధికారులు అక్కడికి చేరుకొని పనులను నిలిపివేయించారు. జిల్లాలో ఎలాంటి పనులు చేయకూడదనే నిబంధన ఉన్నా కానీ కాంట్రాక్టర్ పనులు ఎలా చేయిస్తాడని, అయినా కాంట్రాక్టర్ పనులు చేయిస్తుంటే పంచాయతీ అధికారులు కూడా ఎందుకు నోరు మెదపలేదని పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అయితే మండల అభివృద్ధి అధికారే మాకు చెప్పారని,



అందుకే మేము రోడ్డు వేస్తున్నామని కాంట్రాక్టర్, అధికారులు చెప్పడం గమనార్హం.

**- పనులను నిలిపివేయించాం : ఎంపీడీవో అప్పారావు**

ఎన్నికల కోడ్ అమలులోఉన్నా కానీ జగన్నాథపురం గ్రామంలో సీసీ రోడ్డు పనులు జరుగుతున్నాయని తెలిసిన వెంటనే అక్కడికి వెళ్లి పనులను నిలిపివేయించాం. అయితే అంతకుముందే ఈ పనులు ప్రారంభించారని, ఎలక్షన్ కోడ్ వల్ల ఆగిపోయిందని, ముందు చేపట్టిన పనులే కాబట్టి దాన్ని పూర్తి చేయిస్తున్నామని సదరు వ్యక్తులు చెప్పారు. అయినా కానీ ఎలాంటి పనులు చేయకూడదని అక్కడి నుంచి వారిని పంపించివేయించాం.

# డైరెక్టర్ (పా) బలరాంను పరామర్శించిన రజాక్

**కొత్తగూడెం, అక్టోబర్ 25 - ప్రభాతవార్త:**



సింగరేణి సంస్థ డైరెక్టర్ (పా) బలరాం తండ్రి హన్యానాయక్ ఈ నెల 15వ తేదీన మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ మహబూబ నగర్ జిల్లా బాల్‌నగర్ మండలం తిరుమలగిరి గ్రామంలో డైరెక్టర్ నివాసానికి వెళ్లి పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. హన్యానాయక్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

# నేటి నుంచి 23 పాఠశాలల్లో సీఎం అల్పాహారం పథకం

**- డీఈవో వెంకటేశ్వరచారీ**

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, అక్టోబర్ 25 - ప్రభాతవార్త:**

దసరా సెలవుల అనంతరం ఈ నెల 26వ తేదీ గురువారం నుంచి జిల్లాలోని అన్ని పాఠశాలలు పున: ప్రారంభం అవుతున్న సందర్భంగా బుధవారం మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ హెచ్‌ఎంలతో జరిగిన జూమ్ సమావేశంలో డీఈవో సమీక్షించారు. డైరెక్టర్ ఆఫ్



స్కూల్ ఎడ్యుకేషన్ హైదరాబాద్ ఆదేశాల మేరకు విడతల వారీగా జిల్లాలో సీఎం అల్పాహార పథకం కార్యక్రమం అమలు కానుందని అన్నారు. మొదటి విడతగా జిల్లాలోని 23 మండలాల్లో మండలానికి ఒక పాఠశాల చొప్పున మొత్తం 23 పాఠశాలల్లో ఈ కార్యక్రమం ప్రారంభం కానుందని చెప్పారు. తొమ్మిది విడతల్లో మొత్తం 1334 పాఠశాలల్లో ఈ కార్యక్రమం అమలు చేయనున్నామని, దానికి అనుగుణంగా సంబంధిత పాఠశాలల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. అదే విధంగా యూడైస్ ప్లస్ అప్‌డేషన్‌కు సంబంధించి రేపు కాంప్లెక్స్ స్థాయిలో వర్క్‌షాపులను నిర్వహించి కాంప్లెక్స్ పరిధిలో ఉన్న అన్ని పాఠశాలల రిజిస్టర్లను తెప్పించుకొని వాటిని పరిశీలించి యూడైస్ ప్లస్ నమోదుని పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ జూమ్ సమావేశంలో జిల్లా కో ఆర్డినేటర్లు సైదులు, సతీష్‌కుమార్, మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ హెచ్‌ఎంలు పాల్గొన్నారు.

# కొడకండ్ల మండలంలో కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

*జనగామ, అక్టోబరు 25 ప్రభాతవార్త :*

కొడకండ్ల మండలంలోని చెరువుముందు తండా, రేగులతండా, రేగుల గ్రామపంచాయతీ, నర్సింగపురంపంచాయతీ, మొండ్రాయి రామవరం గ్రామాలకుచెందిన బీఆర్ఎస్ ముఖ్యనాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్‌పార్టీలో పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి సమక్షంలో బుధవారం మండల అధ్యక్షులు ధరావత్ సురేష్‌నాయక్ ఆధ్వర్యంలో పార్టీలో చేరినట్లు మండలపార్టీ అధ్యక్షుడు తెలిపారు. పార్టీలో చేరిన వారిలో మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, కాంటెస్టెడ్ సర్పంచ్, ఎంపీటీసీలు, వార్డుసభ్యులు, ముఖ్యనాయకులు అనేకమంది ఉండడంతో బీఆర్ఎస్ పార్టీ ఈ నరపాంతంలో పూర్తిగా ఖాళీ అయ్యిందని, దయాకర్‌రావు ఒంటెద్దు పోకడలకు, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా వీరంతా పార్టీని వీడినట్లు తెలిపారన్నారు. బీఆర్ఎస్ పార్టీ హామీ ఇచ్చి మోసం చేసిన దళితబంధు, గిరిజన బంధు, బీసీబందు, డబుల్ బెడ్‌రూం ఇండ్లు, గృహలక్ష్మీ పథకం అమలు చేయకపోవడం, కొతనతపెన్షన్లు



ఇవ్వకపోవడం, కనీస మౌళిక సదుపాయాలు అయిన విద్య, వైద్యం, తాగునీరు కల్పించకపోవడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని వారు తెలిపారు. దీనికి తోడు కాంగ్రెస్‌పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలు ప్రజల్లో భరోసా కలిగించాయని, గత కాంగ్రెస్ ప్రభుత్వంలోనే తండాల్లో, గ్రామాల్లో అభివృద్ధి జరిగిందని, ఇప్పుడు కూడా కాంగ్రెస్ పార్టీతో మాత్రమే అభివృద్ధి సాధ్యమని వారు తెలిపారు. ప్రజలను మోసం చేసిన అధికార పార్టీని ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నూనెమంతుల సోమనర్సయ్య, జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి షేక్ అబ్దుల్లా, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ధరావత్ రాజేష్‌నాయక్, ధర్మారపు భిక్షపతి, రమేష్, వెంగళ్‌రావు, బొమ్మరబోయిన శివకుమార్, నక్కసారయ్య, మచ్చ మల్లేశ్, ధరావత్ రవి, అందె శ్రీవర్ణ, హరిగోపాల్, యాకేష్, కలీం, మహేందర్, సురేందర్‌రెడ్డి, అంజయ్య, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తి వార్త

# రానున్న ఎన్నికల్లో మంత్రి దయాకర్‌రావుదే విజయం

*దేవరుప్పుల, అక్టోబరు 25 ప్రభాతవార్త :*



దేవరుప్పుల మండలకేంద్రానికి చెందిన బీఆర్ఎస్ ముఖ్యనాయకులు ఏల సుందర్ బుధవారం మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు ఏపార్టీ పోటీలేదని, పాలకుర్తి నియోజకవర్గంలో భారీ మెజార్టీతో పాలకుర్తి ప్రజలు పట్టం కడుతారని, మంత్రి దయాకర్‌రావును పాలకుర్తి ప్రజలు ఆదరించి గెలిపిస్తారని, ప్రతిపక్షాలు ఎన్ని ఆరోపణలు చేసినా నియోజకవర్గంలో రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి పనులు ప్రజలకు కళ్లకు కట్టినట్లు కనిపిస్తున్నాయని, ఎవరు ఎన్ని ఆరోపణలు చేసినా చివరికి రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ, పాలకుర్తిలో మంత్రి దయాకర్‌రావు అధికారంలోకి వస్తారని తెలిపారు.

# దివ్యాంగుల పెన్షనర్ల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

**-బిఆర్ఎస్ పార్టీ కన్నాయిగూడెం మండల అధ్యక్షులు**

**-సుబ్బుల సమ్మయ్య**

*కన్నాయిగూడెం ప్రభాతవార్త:*



గురువారం ములుగుజిల్లా కేంద్రంలోని ములుగు నియోజకవర్గ స్థాయి దివ్యాంగుల పెన్షనర్ల లబ్ధిదారుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంను మండలంలోని గ్రామ కమిటీ అధ్యక్షుల ఆధ్వర్యంలో గ్రామంలోని దివ్యాంగుల పెన్షన్ లబ్ధిదారులను, అధిక సంఖ్యంలో పాల్గొని విజయవంతం చేయాలని బిఆర్‌యస్ మండల అధ్యక్షుడు, సుబ్బుల సమ్మయ్య, పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవరెడ్డి ములుగు జడ్పీ చైర్మన్ నియోజకవర్గ అభ్యర్థి బడే నాగజ్యోతి ములుగుజిల్లా పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్‌బాబు, రాష్ట్ర రేడుకో చైర్మన్ వై సతీష్ రెడ్డి, గ్రంథాయల సంస్థ చైర్మన్ గోవిందనాయక్, మండలాల ఇన్చార్జి మెట్టు శ్రీనివాస్ సమావేశానికి హాజరవుతున్నారని అన్నారు. అలాగే ఈ కార్యక్రమానికి మండలం ప్రజా ప్రతినిధుల సర్పంచులు, ఎంపీటీసీలు, మండల పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు గ్రామ కమిటీ అధ్యక్షులు పట్టణ కమిటీ అధ్యక్షులు బీసీ సెల్ మెనార్టీ సెల్, ఎస్సీ సెల్, ఎస్టీ సెల్ కార్మిక మహిళ విభాగ అధ్యక్షులు రైతుబంధు మండల అధ్యక్షులు సోషల్ మీడియా వారియర్స్ యూత్ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలని అన్నారు.

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి

*మేడారం, ప్రభాతవార్త :*

ఏజెన్సీ ప్రాంతంలోని అన్ని పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలు సక్రమంగా ఉండాలని అన్ని సౌకర్యాలను కూడుకుని ఉండే విధంగా ఏర్పాటు చేయాలని తహసిల్దార్‌లను ఆదేశించారు. ములుగు అదనపు కలెక్టర్ వేణుగోపాల్ తాడ్వాయి మండలంలోని 18 గ్రామాల్లో పర్యటించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓట్లు వేయడానికి వచ్చిన ఓటర్లకు ఎండ వలన ఇబ్బంది కలుగకుండా నీడ ఏర్పాటు చేయాలన్నారు. దాహానికి ఇబ్బంది లేకుండా త్రాగునీటి సౌకర్యం పోలింగ్‌కేంద్రాలలో నిత్యం కరెంటు సరఫరా అయ్యే విధంగా చూడాలని ఆదేశించారు. అంతేకాకుండా ఓట్లు వేసే ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా ఓటును వినియోగించుకునే విధంగా పోలీసు అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎన్నికలు సమీపిస్తున్నందున తహసిల్దార్‌లు, రెవెన్యూ అధికారులు, పోలీసులు మండలంలోని గ్రామాలను సందర్శించి పోలింగ్ కేంద్రాలను పరిశీలించాలని అన్నారు. ఇప్పటికి ఏమైనా లోటుపాట్లు ఉన్నట్లయితే సవరించుకోవాలని సూచించారు. ఆయన వెంట తహసిల్దార్ తోట రవీందర్, ఎంపీవో శ్రీధర్‌రావు, ఆర్.ఐ సాంబయ్య, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# మండలంలో బెల్ట్ షాపుల హవా

**-అధిక ధరలకు అమ్మకాలు, మద్యం ప్రియుల జేబులకు చిల్లు**

**-అందిన కాడికి దోచుకుంటున్న బ్రాండ్ షాప్ యజమానులు**

**-పెరుకే కిరాణం అమ్మేది మద్యమే**

**-మామూల మత్తులో ఉన్నతాధికారులు**

*గోవిందరావుపేట ప్రభాతవార్త:*

మండలంలో బ్రాండ్ షాపులు, బెల్ట్ షాపులలో అధిక ధరలకు మద్యం విక్రయాలు చేయించి, మందు బాబులు జేబులకు చిల్లు పెడుతున్నారు. ఆది, సోమవారంలో బతుకమ్మ దసరా పురస్కరించుకుని, బెల్ట్ షాపులలో మద్యం ధరలకు రెక్కలు వచ్చాయి. బ్రాండ్ షాప్ యజమానులు ఎమ్మార్పీ రేటు కంటే రూ.15నుండి 25లు అదనంగా బీరు మరియు కోవటర్ అదనంగా తీసుకొని బెల్ట్ షాపులకు ఇస్తే, వారు దానికి రూ.20 నుండి 30లు అదనంగా మద్యం అక్రమాలు చేస్తూ మందు బాబులను దోచుకుంటున్నారు. పల్లెలలో బెల్ట్ షాపుల దందా జోరుగా సాగుతుంది. పల్లెలు మారుమూల గ్రామాలు మత్తులో జోగుతున్నాయి. గ్రామాలలో పుట్టగొడుగుల్లా బెల్ట్ దుకాణాలు వెలుస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా బెల్ట్‌షాపులు ఏర్పాటుచేసి, అధిక ధరలకు విక్రయిస్తున్నారు. అప్పులు చేసి తాగడంతో కుటుంబాలు వీధి పాలవుతున్నాయి. ఆదేమిటి అని అడిగే నాధుడు లేకపోవడంతో, ఎక్సైజ్ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం, మద్యం అమ్మకాలపై నియంత్రణ కోరవడడం బ్రాండ్ షాపు యజమానులు ఆగడాలకు ఎదురులేకుండా పోయింది. పేరుకే కిరాణం కానీ అమ్మేది మద్యమే. మండలంలో చల్వాయి, భూసాపూర్, గోవిందరావుకేంద్రంలో, సోమలగడ్డ, రంగాపూర్, దుంపెల్లిగూడెం, రాంనగర్, బాలాజీనగర్, పసర పరిధిలో, గాంధీనగర్ మొద్దులగూడెం, పసర లక్ష్మీపురం, కర్లపల్లి, టప్పమంచ, ప్రాజెక్ట్‌నగర్, మండలంలో ఉన్న గ్రామాలలో, అనేకమంది పేరుకే కిరాణా దుకాణాలు నిర్వహిస్తూ లోపల మాత్రం మద్యం వ్యాపారం సొంత ఇళ్లల్లో పెద్ద ఫ్రిజ్లు పెట్టుకొని మరీ విక్రయిస్తున్నారు, బ్రాండ్‌షాప్‌ల యజమానులు ఆటోల ద్వారా మద్య అన్ని ఊరురా సరఫరా చేస్తున్నారు. తమకు కేటాయించిన గ్రామాలకు నిత్యం ఆటోల ద్వారా పేరు మోసిన బ్రాండ్లను పంపించి సొమ్ము చేసుకుంటున్నారు. మద్యం మత్తులో ఇళ్ల మద్యలో గొడవలు పడుతూ అర్ధరాత్రి వరకు నానా రభస చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రతి గ్రామంలో బెల్ట్ షాపుల ద్వారా మద్యం ఏరులై పారుతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడే ఇలా ఉంటే ఎన్నికల సమయం కావడంతో ముందు ముందు కల్తీ మద్యం కూడా, ఏరులై పారే అవకాశం ఉన్నందున ఇకనైనా అధికారులు మద్యం దుకాణాలపై దృష్టి సారించి బెల్ట్ షాపులను అరికట్టాలని, నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.



# కేటీఆర్‌ను కలిసిన ముదిరాజ్ కులస్తులు

*చిల్పూర్, అక్టోబరు 25 ప్రభాతవార్త :*



ముదిరాజ్ మహాసభ జనగామ జిల్లా అధ్యక్షులు నీల గట్టయ్య ముదిరాజ్ తెలంగాణ రాష్ట్ర పరిశ్రమలు, సమాచార సాంకేతిక శాఖ మంత్రి కేటీఆర్‌ను బుధవారం మర్యాదపూర్వకంగా కలిసారు. నీల రాజు, బూర్ల శంకర్, రేఖరాజు, పిట్టల రాజు ముదిరాజులు పాల్గొన్నారు.

# కాలేశ్వరం ప్రాజెక్టుపై లక్ష కోట్లు వృధా చేసిన కెసిఆర్‌పై క్రిమినల్ పెట్టాలి

**-బహుజన సమాజ్ పార్టీ జిల్లా ఇన్చార్జ్ పశులాది ముఖేష్**

*గోవిందరావుపేట ప్రభాతవార్త:*

కాలేశ్వరం ప్రాజెక్టు లక్షలకోట్ల స్కాం జరగిరిన విషయం తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని బిఎస్పి పార్టీ ములుగుజిల్లా ఇంచార్జ్ పసులాది ముఖేస్ అన్నారు. బుధవారం గోవిందరావుపేట మండల కేంద్రంలో మండల అధ్యక్షులు కోకిల అజయ్‌కుమార్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా బహుజన సమాజ్ పార్టీ ములుగుజిల్లా ఇన్చార్జ్ పసులది ముఖేష్ ముఖ్యఅతిధిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం అవినీతి పాలనలో కూరుకుపోయిందని ప్రజల సొమ్మును దుర్వినియోగం చేస్తూ లక్షల కోట్ల రూపాయలు ప్రాజెక్టులకు పేరుతో కమిషన్లతో తమ జోబులు నింపుకున్నారని అన్నారు. కోటి ఎకరాల మాగానికి నీళ్లందిస్తామన్న కాలేశ్వరం ప్రాజెక్ట్ నాలుగు కోట్ల ప్రజలను మోసం చేశారని, కాలేశ్వరం ఫలాలు ప్రజలకు అందకుండానే నేడు మేడిగడ్డ ప్రాజెక్టు కూలిపోయిందని ఆయన తెలిపారు. పారదర్శకంగా లేని ప్రభుత్వం ప్రాజెక్టులను నిర్మిస్తూ నాణ్యత లోపాలను గాలికి వదిలేసి కమిషన్లు మాత్రమే దండుకుంటున్నారని అన్నారు. ఆదే విషయమై బహుజన్ సమాజ్ పార్టీ పలుమార్లు రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నేతృత్వంలో ప్రాజెక్టుపై విచారణ జరిపించి అందుకు బాధ్యులైన అధికారులను ఇంజనీర్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసినప్పటికి ప్రభుత్వం స్పందించలేదని ఆయన తెలిపారు. ప్రాజెక్టులో అవినీతి పాల్పడిన కేసిఆర్ కేటిఆర్ హరీష్‌రావు, కవితలది పెద్ద స్కాం అభివర్ణించారు. తక్షణమే రాష్ట్రప్రభుత్వం ప్రాజెక్టుకు సంబంధించిన ఇంజనీర్లపై సిటింగ్ జడ్జి ద్వారా విచారణ జరిపించాలని నాణ్యత పాటించని ఇంజనీర్లపై చర్యలు తీసుకోవాలని అదేవిధంగా కాంట్రాక్టర్లపై కూడా చర్యలు తీసుకోవాలని అని అన్నారు.




# గని కార్మికులకు సింగరేణి హెల్త్ కార్డులను ఇవ్వాలి

*భూపాలపల్లి ప్రతినిధి, అక్టోబర్25, ప్రభాతవార్త*

సింగరేణి పరిశ్రమలో పనిచేసిన, పనిచేస్తున్న వారికి హెల్త్ కార్డులను ఎలాంటి డబ్బులను తీసుకోకుండా అందజేయాలని తెలంగాణ గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘం (ఐఎఫ్‌టియు) రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చంద్రగిరి శంకర్ డిమాండ్ చేశారు. పట్టణంలో బుధవారం విలేకరులతో మాట్లాడుతూ సింగరేణి సంస్థ మనుగడకు, యాజమాన్యం విధించే లక్ష్యాలను సాధించటంలో సింగరేణి కార్మికులు ఎల్లప్పుడు ముందంజలో ఉన్నారని, సంస్థను లాభాల బాటలో పయనించుటకు వారి రక్తంను సైతం నీరుగా మార్చి ఉత్పత్తి చేస్తున్నారని అన్నారు. అటువంటి వారు కొంత మంది రిటైర్ట్ అయ్యాయని, ఇంకా కొంత మంది విధులు నిర్వహిస్తున్నారని, వారి నుండి హెల్త్ కార్డులకు 20, 40 వేల చొప్పున వసూలు చేయటం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. డబ్బులు చెల్లిస్తే హెల్త్ కార్డులు ఇస్తామనటం సరికాదని, సంస్థలో పనిచేసినందున ఎటువంటి షరతులు లేకుండా కార్డులను ఉచితంగా అందజేసి అట్టి ఖర్చును యాజమాన్యం భరించాల న్నారు. 1996 నుండి రిటైర్డ్ అయిన కార్మికులకు, వివిధ కారణాలతో డిస్మిస్ అయిన కార్మికులకు హెల్త్‌కార్డులను పంపిణీ



చేయాలన్నారు. అదే విధంగా 1996 నుండి 2023 వరకు కేవలం 300 పెన్షన్ పొందుతున్న వారు జీవించటం కష్టంగా ఉందని, అట్టి పరిస్థితులలో డబ్బులను చెల్లించటం ఎలా సాధ్య పడుతుందని అన్నారు. ఒకే కుటుంబం, ఒకే లక్ష్యం, ఒకే గమ్యం అని ప్రకటనలు చేస్తున్న సింగరేణి సంస్థ అందరికి ఉచితంగా హెల్త్‌కార్డులను అందజేయాలని చంద్రగిరి శంకర్ కోరారు.

## బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపు కోసం పనిచేస్తాం

*భూపాలపల్లి ప్రతినిధి, అక్టోబర్25, ప్రభాతవార్త*



భూపాలపల్లి నియోజక వర్గ బిఆర్ఎస్ అభ్యర్థి, ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి గెలుపుకోసం పనిచేస్తామని పట్టణంకు చెందిన వార్డు నాయకులు, కార్యకర్తలు వెల్లడించారు. బుధవారం భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని 20, 22 వార్డుకు చెందిన నాయకులు, కార్యకర్త సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశంకు ఆయా వార్డులకు చెందిన అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొంత మంది తమ స్వంత ప్రయోజనాల కోసం పార్టీ మారినప్పటికి తాము మాత్రం ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి వెంట ఉంటూ ఆయన గెలుపుకోసం నిరంతరం పాటుపడుతామని ప్రకటించారు. ఈ సందర్భంగా 22వ వార్డుకు చెందిన వారు ఎంఎల్ఎకు విరాళంగా 5 వేలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, పట్టణ అధ్యక్షులు కటుకం జనార్ధన్, కౌన్సిలర్‌లు సిరుప అనిల్, నాయకులు కటుకోజ్వల రాజు, బీబీ చారి, బుర్ర కుమారస్వామి, బుర్ర సదానందం, లట్ట రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే రోజుల్లో అగ్రవర్ణ కులాలకు తగిన బుద్ధి చెప్తాం

*భూపాలపల్లి ప్రతినిధి, అక్టోబర్25, ప్రభాతవార్త*



భూపాలపల్లి నియోజక వర్గంలో మూడు పార్టీలు బీసీలకు అన్యాయం చేశాయని, ఈ ఎన్నికల్లో బీసీలంతా తగిన గుణపాఠం చెబుతారని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు శేఖర్‌నాని అన్నారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ సిరిసిల్ల షాపింగ్‌మాల్‌లో తల్లికుతుళ్లను బందించటమే అగ్రవర్ణకులాలకు ఆనందమా, ఇందుకు బాధ్యులైన వారిపిఐ కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీలను అణగదొక్కే ప్రయత్నాలు చేస్తున్నారని, అగ్ర వర్ణాలకు చెందిన వారు కొంత మంది బీసీ నాయకులు అమ్ముడు పోయి జాతీని అవమానపరచటం జరుగుతుందన్నారు. అతి తక్కువ జనాభా కలిగిన అగ్ర వర్ణాలు అధికారంగా ఉన్న బీసీలపై పెత్తనం చెలాయించటం ఏంటనీ ఈ ఎన్నికల్లో బీసీలు వారికి గుణపాఠం చెప్పేందుకు సిద్దంగా ఉన్నారని అన్నారు.

## ఇంటర్ స్టేట్ చెక్ పోస్ట్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాళేశ్వరంలో ఏర్పాటు చేసిన అంతర్ రాష్ట్ర ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్టును జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే బుధవారం తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఎస్పీ ఖరే మాట్లాడుతూ..ఎన్నికల ప్రవర్తన నియమావళిని జిల్లాలో కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామని, నగదు, మద్యంపై ఉచిత పంపిణీలపై ప్రత్యేక నిఘా ఉంటుందన్నారు. మోడల్ కోడ్ అమలులోకి వచ్చినందున ప్రజలు రూ.50వేలు నగదు కంటే ఎక్కువ మొత్తంలో తీసుకువెళ్లే వారు పెద్ద మొత్తంలో బంగారం, ఇతర వస్తువులను తీసకు వెళ్లేవారు తగిన ఆధారాలను చూపాలని, లేని యెడల నగదు, ఇతర వస్తువులు, బంగారు ఆభరణాలే సీజ్ చేస్తామని వెల్లడించారు. ఎన్నికలను ప్రజాస్వామ్య యుతంగా స్వేచ్ఛ, నిష్పక్షపాతంగా నిర్వహించడమే లక్ష్యంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీస్ శాఖ పని చేస్తున్నదని తెలియజేశారు.

## మోసపూరిత వాగ్ధానాలను నమ్మిమోసపోరాదు

*భూపాలపల్లి ప్రతినిధి, అక్టోబర్25, ప్రభాతవార్త*



ఆచరణలో అమలు కాని పథకాలను అమలు చేస్తామని మోసపూరిత వాగ్దానాలు చేస్తున్న బిఆర్ఎస్, కాంగ్రేస్ పార్టీలను నమ్మి ప్రజలు మోసపోరాదని తీన్మార్ మల్లన్న టీం నియోజక వర్గ అభ్యర్థి రవిపటేల్ అన్నారు. పట్టణంలో బుధవారం కాంగ్రేస్, బిఆర్ఎస్ మానిఫెస్టోలపై కలెక్టర్, ఆర్డీఒకు పిర్యాదు చేయటం జరిగిందని వెల్లడించారు. అనంతరం మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న టీం ఈనెల 27 నుండి టేకుమట్ల మండలం నుండి పాదయాత్ర కార్యక్రమాన్ని చేపట్టి ప్రజా సమస్యలు ఏజండాగా ప్రతి గడపగడపకు వెళ్లి ప్రచారం చేపట్టనున్నట్లు తెలిపారు. విద్య, వైద్యం, సత్వర న్యాయం, అవినీతి లేని పాలన కోసం పాదయాత్ర చేపడతామన్నారు. మీరు వేసే ఓటు మీ భవిష్యత్‌ను మారుస్తుందని, ఓటు వేసే క్రమంలో బహుజన బిడ్డకు ఒకసారి అవకాశం కల్పిస్తే నియోజక వర్గంను అన్ని రంగాల్లో ముందుకు తీసుకుపోతామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పిట్టల వెంకటేష్, శ్రావణ్, వంశీ, రాజు, సంతోష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఐవైఎఫ్ నూతన జిల్లా కమిటీ ఎన్నిక

*భూపాలపల్లి ప్రతినిధి, అక్టోబర్25, ప్రభాతవార్త*





అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జయశంకర్ భూపాలపల్లి జిల్లా నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. ఏఐవైఎఫ్ జిల్లా రెండవ మహాసభలు పట్టణంలోని కోమురయ్య భవన్‌లో జరుగగా రాష్ట్ర అధ్యక్షులు వలివుల్లా ఖాద్రీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులుగా ఆరబోయిన వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా వేముల శ్రీకాంత్‌లు ఎన్నికయ్యారు. జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర కమిటికి కృతజ్ఞతలు తెలిపారు.

## సింగరేణి డైరెక్టర్‌కు అప్పం కిషన్ పరామర్శ

*భూపాలపల్లి ప్రతినిధి, అక్టోబర్25, ప్రభాతవార్త*



సింగరేణి డైరెక్టర్ నేనావత్ బలరాంను బుధవారం వైఎస్సార్ టీపీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్ పరామర్శించారు. డైరెక్టర్ బలరాం తండ్రీ హున్య నాయక్ ఈనెల 15న అకాల మరణం చెందగా బుధవారం మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండలం తిరుమలగిరి గ్రామంలో దశదినఖర్మ జరుగగా అప్పం కిషన్ హాజరై పరామర్శించటం జరిగింది. హున్య నాయక్ చిత్ర పటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

## నేరాల నియంత్రణ కోసమే కార్డన్ సర్చ్

**-జయశంకర్ భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*



నేరాల నియంత్రణ, ప్రజల్లో భద్రత వరంగా భరోసా నింపేందుకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కార్డెన్ సర్చ్ నిర్వహించినట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. జిల్లా కేంద్రంలోని బాంబులగడ్డలో ఎస్పీ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి కార్డెన్ సర్చ్ నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి తనిఖీ నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్పీ మాట్లాడారు. పట్టణంలో ప్రజలు రాబోయే ఎన్నికల్లో స్వీయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. యువత గంజాయి, మద్యంచ గుట్కా వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. అధిక వేగంగా మద్యం తాగి వాహనాలు నడపవద్దని, రోడ్డు ప్రమాదాల కారణంగా ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయని, డ్రంక్ అండ్ డ్రైవ్‌లో దొరికితే జరిమానాలతో పాటు జైలు శిక్ష కూడా ఉంటుందన్నారు. మైనర్‌లకు వాహనాలు ఇవ్వకూడదని, ఒకవేళ ఇస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామన్నారు. కాలనీలోకి అనుమానిత వ్యక్తులు వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. మహిళలు తమపై వేధింపులకు గురైతే స్వీయంగా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయవచ్చు అని పేర్కొన్నారు. వాహనాలు నడిపేవారు అన్ని ధృవీకరణ పత్రాలు వెంట ఉంచుకోవాలన్నారు. సరైన పత్రాలు లేని 61ద్విచక్ర వాహనాలను పోలీస్‌లు సీజ్ చేశారు. ఈకార్యక్రమంలో భూపాలపల్లి డిఎస్పీ అద్లూరి రాములు, సిఐ రామ్ నర్సింహారెడ్డి, చిట్యాల సిఐ వేణుచందర్, భూపాలపల్లి సబ్ డివిజన్ పరిధిలోని ఎస్ఐలు పాల్గొన్నారు.

## మిత్రుని కుటుంబానికి బాల్య స్నేహితుల ఆర్థికసాయం

*ములకలపల్లి, అక్టోబర్ 25 ప్రభాతవార్త :*

మిత్రుని కుటుంబసభ్యులకు బాల్యమిత్రులు ఆర్థికసాయం అందించిన సంఘటన మాధారంలో బుధవారం జరిగింది. మాధారం గ్రామానికి చెందిన కందుకూరి బాబూరావు కిడ్నీ సంబంధిత వ్యాధితో 13న మృతిచెందాడు. బాబూరావు హోటల్ నడుపుతూ జీవనం సాగిస్తుండేవాడు. 1997లో 10వ తరగతి చదువుతున్న సమయంలో బాల్యమిత్రులుగా ఉన్న కొందరు బాబూరావు మృతివార్త తెలుసుకుని తమ కుటుంబానికి ఏదో ఒక సాయం చేయాలని నిర్ణయించుకున్నారు. రూ.19వేలు సేకరించి ఆ మొత్తాన్ని బాల్య మిత్రులు ఈర్ల రామ్మోహనరావు, కీసర రాములు, వెంకటరమణ, కనుకుంట్ల వెంకటరమణ ఆధ్వర్యంలో భార్య లలిత, కుమారుడు సందీప్, కుమార్తె సాధనలకు అందించారు. సహాయం అందించిన వారిలో నరుకుళ్ల రవిబాబు, శెనగపాటి ప్రసాద్, కవిత, ఈర్ల రామ్మోహనరావు, వెంకటరమణ, రాములు, సంధ్య, నాగమణి, చంద్రకళ, వెంకటేశ్వర్లు, దుర్గ, చిన్న బాబూరావు, మజార్‌ఖాన్, అశోక్‌రెడ్డి, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్‌తోనే సుస్థిర పాలన: ఎమ్మెల్యే రెడ్యానాయక్



మరిపెడ, అక్టోబర్25, (ప్రభాతవార్త)
రాష్ట్రంలో సిఎం కేసిఆర్‌తోనే సుస్థిర పాలన సాధ్యమవుతుందని డోర్నకల్ ఎమ్మెల్యే డి.ఎస్ రెడ్యానాయక్ అన్నారు. బుధవారం మున్సిపాలిటి కేంద్రంలోని జిల్లా గ్రంథాలయ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు అతిథిగృహంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ నుండి సుమారు 400మంది టిఆర్ఎస్‌లో చేరడం సంతోషకరం అన్నారు. కాంగ్రెస్ నాయకులకు ఎమ్మెల్యే అభ్యర్థులు దొరుకక ఇతర జిల్లాల నుండి వలసలు వస్తున్నారన్నారు. 14సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, ప్రతిపక్ష నాయకులుగా ఉన్న చంద్రబాబునాయుడిని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జైల్లో పెట్టించడం సరికాదన్నారు. ఈ సంఘటనతో వైఎస్సార్‌సిపి పార్టీకి తీవ్ర నష్టం జరుగుతుందని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి తేజావత్ శారదరవీందర్, ఎంపిపి గుగులోతు అరుణరాంబాబు, మున్సిపల్ చైర్‌పర్సన్ గుగులోతు సింధూరకుమారి, వైస్‌చైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, నాయకులు మహేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, అంబరీష, వెంకన్న, సుదర్శన్‌రెడ్డి, బాలాజీ, వెంకన్న, లతీఫ్, వార్డు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లెందులో పోలీస్ వెల్ఫేర్ పెట్రోల్‌బంక్ ప్రారంభం

## -ప్రారంభించిన జిల్లా ఎస్పీ వినీత్





ఇల్లెందు టౌన్, (ప్రభాతవార్త):
ఇల్లెందు పట్టణంలో పోలీస్ వెల్ఫేర్ పెట్రోల్‌బంక్‌ను జిల్లా ఎస్పీ వినీత్ ప్రారంభించారు. బుధవారం పోలీస్ వెల్ఫేర్ పెట్రోల్ బంక్‌తో పాటు పోలీస్ అతిథి గృహాన్ని సైతం జిల్లా పోలీస్ అధికారులతో కలసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీస్ వెల్ఫేర్ పెట్రోల్ బంక్ పోలీస్ శాఖ పర్యవేక్షణలో జరుగుతుందని తక్కువలాభంతో ప్రజలకు నాణ్యమైన ఇంధనాన్ని అందించడమే లక్ష్యమన్నారు. ఈ పెట్రోల్ బంక్‌లో మరణించిన పోలీసు కుటుంబ సభ్యుల అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఈ పోలీస్ వెల్ఫేర్ పెట్రోల్ బంక్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం పోలీస్ అతిథి గృహాన్ని సైతం ప్రారంభించి మాట్లాడుతూ ఇల్లెందులో పోలీస్ అతిథి గృహం ఏర్పాటుతో ఇతర ప్రాంతాల నుంచి వచ్చే పోలీసులకు, బందో బస్తు నిమిత్తం వచ్చే వారికి ఈ అతిథి గృహం ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. అదే విధంగా వచ్చే ఎన్నికల్లో ప్రజలందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. గత ఎన్నికల్లో జిల్లాలో 75శాతం వరకు పోలింగ్ నమోదైందని ఈ ఎన్నికల్లో ఓటింగ్ శాతం 90కి పైగా నమోదయ్యేలా ప్రతి ఒక్కరూ ఓటింగ్‌లో పాల్గొనాలన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. పెద్దమొత్తంలో నగదును తీసుకెళ్లే క్రమంలో సరైన పత్రాలు ఉండాలని లేని పక్షంలో సీజ్ చేయడం జరుగుతుందన్నారు. జిల్లా సరిహద్దులతో పాటు అన్ని చోట్ల తనిఖీ కేంద్రాలను పకడ్బందీగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సీజ్ చేసిన సొమ్ము, వస్తువులకు సంబంధించి సరైన పత్రాలను చూపిస్తే వెంటనే విడుదల చేస్తామని స్పష్టం చేశారు. అదే విధంగా సోషల్ మీడియాలో అనవసరమైన పోస్టులు కాంట్రవర్సీకి దారితీసే విధంగా ఫోటోలు పెడితే కేసులు నమోదు చేస్తామన్నారు. ఎవరైనా అలాంటి వాటికి పాల్పడితే వెంటనే పోలీసులకు సమాచారం అందిస్తే విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టి.సాయి మనోహర్, ఏఆర్‌అడిషనల్ ఎస్పీ విజయ్‌బాబు, ఇల్లెందు డీఎస్పీ రమణమూర్తి, సిఐలు కరుణాకర్, రవిందర్, ఇంద్రసేనారెడ్డి, ఆర్‌ఐలు కామరాజు, కృష్ణారావు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

# డిల్లీకి చేరిన కాంగ్రెస్ టికెట్ లొల్లి

## కోరానికి టికెట్ ఇవ్వద్దంటూ ప్లకార్డులతో నిరసన



ఇల్లెందు టౌన్, (ప్రభాతవార్త):
కాంగ్రెస్ టికెట్ కోరం కనకయ్యకు ఇవ్వద్దంటూ కోరం వ్యతిరేక వర్గ నాయకులు ఏకంగా డిల్లీకి వెళ్లి నిరసన గళాన్ని గట్టిగానే వినిపిస్తున్నారు. బుధవారం డిల్లీలోని ఏఐసీసీ కార్యాలయం ఎదుట పారాహుట్ కోరం కనకయ్యకు టికెట్ కేటాయించవద్దని కేటాయిస్తే ఓటమి తప్పదని ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేశారు. కోరం కనకయ్యలాంటి వెన్నుపోటు దారుడికి టికెట్ కేటాయిస్తూ గెలిచే ఇల్లెందు సీటు తప్పకుండా ఓడిపోతుందని అన్నారు. 2014 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచి తల్లిలాంటి కాంగ్రెస్ పార్టీని నమ్మి గెలిపించిన కాంగ్రెస్ నాయకులను, కార్యకర్తలను తన స్వార్థంతో బీఆర్‌లో చేరారని అదే కనకయ్య 2018లో బీఆర్ఎస్ నుంచి పటీ చేసే కాంగ్రెస్ పార్టీ గట్టిగా బెద్దచెప్పి ఓడించిందన్నారు. నేడు బీఆర్ఎస్‌లో చోటు దొరకకపోవడంతో పొంగులేటి అనుచరుడిగా మళ్లీ కాంగ్రెస్ పార్టీలో చేరి టికెట్ తనకే అంటూ ప్రచారం సైతం నిర్వహిస్తున్నారని అన్నారు. ఇల్లెందు నుంచి మొత్తం 32 మంది ఆశావాహులం ఉన్నామని కోరం కనకయ్యకు తప్ప 32 మందిలో ఎవ్వరికి టికెట్ ఇచ్చినా గెలిపించుకుంటామన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ అధిష్ఠానం అర్థం చేసుకుని నమ్మక ద్రోహం చేసే కోరం కనకయ్యకు టికెట్ ఇవ్వద్దంటూ డిమాండ్ చేశారు. ఒక వేళ కాదని టికెట్ కేటాయిస్తే ఆశావాహులందరం కలసికట్టుగా పనిచేసి కోరం ఓటమికి కృషిచేస్తామన్నారు. డిల్లీలో నిరసన వ్యక్తం చేసిన వారిలో ప్రవీణ్‌నాయక్, చీమల వెంకటేశ్వర్లు, ధర్మసింగ్ తదితర నాయకులు ఉన్నారు.

## ప్రమాదకరంగా మారిన రోడ్డు-పట్టించుకోని అధికారులు

కురవి, అక్టోబర్25, (ప్రభాతవార్త)
మండలకేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో కురవి-ఖమ్మం ప్రధాన రోడ్డు ప్రమాధకరంగా మారి వాహనాలకు యాక్సిడెంట్లు అవుతున్నా అధికారులు కనీసం పట్టించుకోవడం లేదని తెలంగాణ గిరిజన సంఘం నాయకులు కిషన్‌నాయక్ ఆరోపించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. గత నెల రోజుల క్రితం ఇదే రోడ్డులో యాక్సిడెంట్ అయి వ్యక్తి మరణించినా స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోకపోవడం బాధాకరం అన్నారు. ఈ రోడ్డుపై నిత్యం టూవీలర్స్, ఆటోలతో రద్దీగా ఉంటుందని రోడ్డు ప్రక్కనే ఉన్న బావి ప్రమాదకరంగా ఉందన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు సమస్యను పరిష్కరించి ప్రమాదాలు జరుగకుండా చూడాలని కోరారు.



మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## మైసు కాల్వకు మరమ్మతులు చేపట్టాలి



గార్ల, అక్టోబర్25 (ప్రభాతవార్త):
మైసు కాల్వకు మరమ్మతులు చేపట్టి వరిపంటలపై ఆధారపడి ఉన్న రైతుల పంట పొలాలు ఎండిపోకుండా కాపాడాలని పరివాహక ప్రాంత రైతులు కోరుతున్నారు. కాల్వకు మరమ్మతులు చేపట్టాలని సమీప రైతులు బుధవారం ఇరిగేషన్ ఏఈకి వినతి పత్రం అందించారు. ఈసందర్భంగా రైతులు మాట్లాడుతు గార్లచెరువు సంగల్ల పారకం కింద దాదాపు 1500 ఎకరాలు ఉన్నాయని, వర్షాలు కురవకపోవడం నీరందక సుమారు 700ఎకరాలు ఎండిపోయే పరిస్థితులు దాపురించాయన్నారు. వరిపంట పొలాలు ఎండిపోక మందే మైసుకాల్వకు మరమ్మతులు చేపట్టి కాల్వద్వారా నీరందేటట్లు తగు చర్యలు చేపట్టాలని రైతులు కోరారు. ఈకార్యక్రమంలో రైతు జిల్లా నాయకులు తోడేటి శ్రీనివాస్, రైతులు సుధాకర్, వెంకన్న, శ్రీను, మురళి, సుందర్, చంద్రయ్య, ఉప్పలయ్య, రమణ, వెంకన్న, యాదగిరి, యాకూబ్‌పాష, రాకేష్, తదితరులున్నారు.

## గంగమ్మ ఒడికి చేరిన దుర్గాదేవి



కురవి, అక్టోబర్25, (ప్రభాతవార్త)
గత తొమ్మిదిరోజులుగా నవరాత్రి ఉత్సవాలు జరుపుకున్న దుర్గామాత బుధవారం గంగమ్మ ఒడికి చేరింది. మండలకేంద్రంలోని భద్రకాళి సమేత వీరభద్రస్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహానికి గ్రామ సేవ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో సత్యనారాయణ మాట్లాడుతూ.. ఆలయంలో ప్రతిష్ఠించిన అమ్మవారికి నవరాత్రి ఉత్సవాలు నిర్వహించి విజయదశమి రోజున చండీహోమం నిర్వహించడం జరిగిందన్నారు. ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి మేళతాళాల మధ్య అమ్మవారిని ఊరేగింపుగా తీసుకెళ్లి కురవి పెద్దచెరువులో నిమజ్జనం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కుల శివుడు, అఖిలాష్, సిబ్బంది రవి, నవీన్, తిలక్, మహేష్, వీరన్న, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

మహబూబాబాద్, అక్టోబర్25, (ప్రభాతవార్త)
మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోని నిజాం చెరువులో బుధవారం ఉదయం గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు టౌన్ సిఐ సతీష్ తెలిపారు. స్థానికుల సమాచారం మేరకు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించి మార్చురిలో శవాన్ని భద్రపరువడం జరిగిందని తెలిపారు. మరణించిన వ్యక్తి వయసు సుమారు 40-45 ఉంటుందని, మృతదేహాన్ని ఎవరైనా గుర్తుపడితే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. పూర్తి వివరాలకు సెల్ నెంబర్లు:8712656930, 8712656934 లేదా డయల్ 100కి సమాచారం తెలుపాలన్నారు.



# సభను విజయవంతం చేయడంలో ముందుండాలి

నెల్లికుదురు,అక్టోబర్ 25, ప్రభాతవార్త



ఈ నెల 27న మహాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించే ముఖ్యమంత్రి కేసిఅర్ సభను విజయవంతం చేయడంలో మన మండలం నెల్లికుదురు మండలంనుండి బారీ సంఖ్యలో తరలివెళ్ళి విజయవంతం చేయాలని బిఅర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పరుపాటి వెంకట్రెడ్డి,జడ్పిటీసి శ్రీనివాస్రెడ్డి,ఎంపిపి ఎర్రబెల్లి మాదవినవీన్రావు పిలుపు నిచ్చారు.బుధవారం ఈ మేరకు స్ధానిక మండల పార్టీ కార్యాలయంలో మండల ముఖ్య నేతలతో కలిసి ముఖ్యమంత్రి సభకు బారీగా జన సమీకరణ తరలింపుకు సంబందించిన సన్నాహాక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.....ఎమ్మెల్యే శంకర్నాయక్ గ్రామాలు,తండాలను ఎంతో అభివృద్ధి చేశారన్నారు.ముఖ్యమంత్రి ప్రవేశపెడ్తున్న సంక్షేమ పథకాలు ప్రతిఇంటిని ఎదో విదమైన సంక్షేమ పథకాలతో చేరుతున్నాయన్నారు.ప్రజలు ముఖ్యమంత్రి కేసిఅర్ బిఅర్ఎస్ ప్రభుత్వంకు మద్దతు ఉన్నారని,అందుకే మనం మండలం నుండి బారీ సంఖ్యలో దాదాపు 10వేల పైచిలుకు బహిరంగ సభకు తరలించి విజయవంతం చేయడానికి సిద్దంగా ఉండాలని పిలుపు ఇచ్చారు.ముచ్చటగా ముఖ్యమంత్రిగా కేసిఅర్ను, ముచ్చటగా మూడోసారి మానుకోట ఎమ్మెల్యేగా శంకర్నాయన్ గెలిపించుకుని తీరుతామని అశాభవం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జడ్పిటీసి మేఖపోతుల శ్రీనివాస్రెడ్డి, ఎంపిపి ఎర్రబెల్లి మాదవిన వీన్రావు, మండల పార్టీ అధ్యక్షులు పరుపాటి వెంకట్రెడ్డి, ఎర్రబెల్లిగూడెం పిఏసిఎస్ ఛైర్మెన్ దేవేందర్రావు,మండల పార్టీ వర్కింగ్ అధ్యక్షులు యాసం రమేష్,ఏఎంసీ వైస్ ఛైర్మెన్ విజయ్ యాదవ్, ఎంపిటీసి,సర్పంచ్ ఫోరం అధ్యక్షులు బత్తిని అనీల్గౌడ్,బానోతు బీముడు, అర్ఎస్ఎస్ మండల కన్వీనర్ కాసం వెంకటేశ్వర్రెడ్డి, నాయకులు పొనుగోటి రామరావు, గొట్టిముక్కల ప్రభాకర్రెడ్డి,ఆకుతోట సంతోష్, దాసరి ప్రకాష్, గజ్జల వినోదురెడ్డి,ఎండి రహిమాన్, బిక్కు నాయక్,ఆకుల జగ్గయ్య,పులి రామచంద్రు, బోజ్యానాయక్,బొల్లు లింగమూర్తి, పెరుమాండ్ల ఉపేందర్లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల సంక్షేమమే బిఆర్ఎస్ పార్టీ లక్ష్యం

నర్సింహులపేట,అక్టోబర్ 25,ప్రభాతవార్త



అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా బిఅర్ఎస్ పార్టీ లక్ష్యమని డోర్నకల్ ఎమ్మెల్యేగా రెడ్యానాయక్ను గెలిపించుకోవడానికి ప్రతి కార్యకర్త సైనీకుల్లా పనిచేయాలని జిల్లా పార్టీ నాయకులు టేకుల యాదగిరిరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కొమ్ములవంచ, రూప్లాతండ, పెద్దనాగారం, గోపతండాలో కేసిఅర్ ప్రవేశపెట్టిన మెనిపెస్టో పథకాలను ఇంటింటి ప్రచారం నిర్వహించి ఎమ్మెల్యేగా రెడ్యానాయక్ను గెలిపించాలని కోరారు.రాబోవు ఎన్నికల్లో ఇతర పార్టీలు చెప్పె కల్లబొల్లి మాటలు నమ్మొద్దని కేసిఅర్ ప్రభుత్వానికి మద్దతుగా నిలిచి మూడోసారి గెలిపించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మైదం దేవేందర్,వైస్ఎంపిపి దేవేందర్ నాయక్,ఎస్టీసెల్ మండల అధ్యక్షులు వంశీనాయక్, పిఏసిఎస్ చేర్మెన్ సంజీవరెడ్డి, సర్పంచ్లు యాకయ్య,వెంకటేశ్వర్లు,లక్ష్మి నాయకులు విక్రమ్ గౌడ్, నర్సింహారెడ్డి, రామన్న,ఉప సర్పంచ్ ఉప్పలయ్య,రావుల శ్రీను, లింగారెడ్డి,వీరస్వామి,వెంకట్రెడ్డి,లక్ష్మన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మృత కుటుంబానికి పరామర్శ

పెద్దవంగర, అక్టోబర్25, ప్రభాతవార్త

మండలకేంద్రంలోని ఎస్సి కాలనీకి చెందిన ఈదురు పెద్దబిక్షం ఇటీవల అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్రావు ఆదేశాల మేరకు మండలపార్టీ అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, పాలకుర్తి ఆలయ ఛైర్మన్ రామచంద్రయ్యశర్మలు బుధవారం వారి కుటుంబ సభ్యులు ఈదురు వెంకన్నను పరామర్శించారు. అధైర్యపడొద్దని బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు ఎదునూరి శ్రీనివాస్, అనపురం రవి, నిమ్మల శ్రీనివాస్, చిలుక బిక్షపతి, రాపాక నారాయణ, చిలుక సిద్దు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్లో బారీ చేరికలు

ఇనుగుర్తి, అక్టోబర్ 25, ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన మెనిపెస్టోకు ఆకర్షితులై మండలంలోని వివిద గ్రామాలనుండి వివిద పార్టీలకు చెందిన నాయకులు 20మంది,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కూరెల్లీ సతీష్,మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు సలీం ఆధ్వర్యంలో చేరినట్లు మండల పార్టీ అధ్యక్షులు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....పార్టీలో చేరిన వారిలో వివిద పార్టీలకు చెందిన ఎండి జలీల్పాష.ఎండి జువైద్పాష,అస్లం పాష,కోసెట్టి సాయిలుతోపాటు పలువురు ఉన్నారన్నారు.ఈ కార్యక్రమంలో ఇనుగుర్తి గ్రామశాఖ అధ్యక్షులు గంజి రాజేందర్రెడ్డి,కొట్టం మహేందర్రెడ్డి,ఉపాద్యక్షులు దేవులపల్లి వెంకన్న, మండల అధికార ప్రతినిధి మలిశెట్టి శ్యామ్,జిల్లా యూత్నాయకులు కొట్టం చరణ్,మండల ప్రధాన కార్యదర్శి భూక్య వెంకన్న,మండల సహాయ కార్యదర్శి సీతరాం తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో అవాంతరాలు సృష్టిస్తే కఠిన చర్యలు

తొర్రూరు రూరల్, అక్టోబర్25, ప్రభాతవార్త

రాష్ట్రంలో జరుగబోయే ఎన్నికల దృష్ట్య ఎవరైనా అవాంతరాలు సృష్టిస్తే వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై జగదీష్ అన్నారు. బుధవారం మండలంలోని చీకటాయపాలెం గ్రామంలో బిఆర్ఎస్ ప్రచార రథాన్ని అడ్డుకున్నారి వాహన డ్రైవర్ ఎర్ర అనిల్ పిర్యాదు మేరకు యాకుబ్, రహీం, దొంక సాయిలపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. గ్రామాల్లో అనుమతులతో ప్రచారం నిర్వహిస్తున్న వాహనాలను ఎవరు అడ్డుకొవద్దని ఎస్సై జగదీష్ సూచించారు.

## ఏరియా వర్క్షాప్లో సహపంక్తి భోజనాలు

కొత్తగూడెం, అక్టోబర్ 25 - ప్రభాతవార్త:

సింగరేణి కొత్తగూడెం ఏరియా వర్క్షాప్లో సహపంక్తి భోజనాలు నిర్వహించారు. ఏరియా జీఎం శాలెంరాజు ముఖ్య అతిథిగా హాజరుకావడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దసరా ఉత్సవాలు తొమ్మిది రోజులు పురస్కరించుకొని ఈ రోజు అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని తెలియజేశారు. ఏజీఎం దుర్గాప్రసాద్, ఏరియా వర్క్షాప్ ఇంచార్జి టి.శ్రీకాంత్, ఇంజనీర్లు అనీల్, శంకర్, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ రమణారెడ్డి, యూనియన్ ప్రతినిధులు టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్, మల్లికార్జున్, ఉద్యోగులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## కేసిఆర్ సభను విజయవంతం చేయాలి

ఇనుగుర్తి, అక్టోబర్ 25, ప్రభాతవార్త



ఈనెల 27న నిర్వహించే ముఖ్యమంత్రి కేసిఅర్ సభను విజయవంతం చేయాలని ఇనుగుర్తి మండల కమిటీ ఎన్నికల ఇంచార్జీ,మార్కెల్ కమిటీ డైరెక్టర్ హరీష్నాయక్,కేసముద్రం మండల పార్టీ అధ్యక్షులు నజీర్ ఆహ్మద్,మండల వర్కింగ్ అధ్యక్షులు మహేందర్రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం స్దానిక ఎమ్మెల్యే శంకర్నాయక్ ఆదేశాల మేరకు మండల పార్టీ కార్యాలయంలో ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ ఛైర్మెన్,ఉమ్మడి గ్రామాల సర్పంచ్లు,ఉప సర్పంచ్లు, పార్టీ అధ్యక్ష,వర్కింగ్ అధ్యక్షులులతోపాటు పలు పార్టీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలను కంటి రెప్పలా అదుకుంటా : ఎమ్మెల్యే రెడ్యానాయక్

నర్సింహులపేట,అక్టోబర్ 25,ప్రభాతవార్త



ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి అందుబాటులో ఉంటూ,కార్యకర్తలను కంటి రెప్పలా అదుకుంటా మని స్ధానిక ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. బుధవారం కొమ్ములవంచ శివారు దుబ్బతండాకు చెందిన జాటోతు మంగ్యా గుండెపోటుతో మృతి చెందటంతో మృతుని భౌతికాయానికి పూలమాలలు వేసి నివాళ్ళర్పించి,కుటుంబానికి భరోసా కల్పించారు. సర్పంచ్ వెంకటేశ్వర్లు,గ్రామ అధ్యక్షులు రామన్నగౌడ్, నాయకులు లక్ష్మన్నాయక్,సోమన్న తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు పరామర్శ

పెద్దవంగర, అక్టోబర్25, ప్రభాతవార్త

మండలకేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో ఎడ్ల ఉపేంద్ర మరణించగా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి బుధవారం వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. అధైర్యపడొద్దని కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఆమె వెంట మండలకాంగ్రెస్పార్టీ అధ్యక్షుడు ముద్దసాని సురేష్, టిపిసిసి సభ్యులు కేతిరెడ్డి నిరంజన్రెడ్డి, నాయకులు విజయ్పాల్రెడ్డి, తోటకూర శ్రీనివాస్, పూర్ణచందర్, కుమారస్వామి, రంగు మురళిగౌడ్, సైదులుగౌడ్, అనపురం శ్రీనివాస్గౌడ్, గద్దల ఉప్పలయ్య, బెడిద మంజుల, తదితరులు ఉన్నారు.



# గూడూరులో కేంద్ర సాయుధ బలగాలతో కవాతు



**గూడూరు, అక్టోబర్ 25, ప్రభాతవార్త**
అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో శాంతి భద్రతల పరిరక్షణ కొరకు కేటాయించిన కేంద్ర సాయుధ బలగాలు గూడూరుకు చేరుకోగా వారితో స్థానిక పోలీసు అధికారులు బుధవారం పట్టణంలోని ప్రధాన రహదారిపై జాతీయ జెండాతో కవాతు నిర్వహించారు. స్థానిక పోలీస్‌స్టేషన్ నుండి చేపట్టిన ఈ కవాతును పాకాల వాగు వంతెన వరకు కొనసాగించి అనంతరం గుండెంగ తదితర గ్రామాలకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా గూడూరు సిఐ ఫణిధర్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పట్టణంలో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించడం జరిగిందన్నారు. రాబోయే ఎన్నికల్లో ఎలాంటి భయభ్రాంతులకు గురి కాకుండా ప్రశాంతంగా తమ ఓటు హక్కు వినియోగించుకునే ధైర్యాన్ని ప్రజల్లో కలిగించే లక్ష్యంతో కేంద్ర సాయుధ బలగాలతో ఈ కవాతులు నిర్వహించడం జరుగుతున్నదన్నారు. ఎన్నికల సందర్భంగా ఎవరు ఎలాంటి అవకతవకలకు పాల్పడినా వెంటనే తమకు సమాచారం ఇవ్వాలని, వెంటనే దాడులు నిర్వహించి పట్టుకుంటామన్నారు. ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ఈ కవాతులో ఎస్ఐ రాణాప్రతాప్, పిఎస్ఐ వంశీధర్, ఎస్ఐ శ్యాంసుందర్, స్థానిక పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా దుర్గామాత నిమజ్జన వేడుక



**గూడూరు, అక్టోబర్ 25, ప్రభాతవార్త**
దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా బుధవారం దుర్గామాత విగ్రహాలను నిర్వాహకులు ఘనంగా నిమజ్జనం చేసారు. తొమ్మిది రోజులు రోజుకో రూపంలో పూజలందుకున్న అమ్మవారిని మేళతాళాల మధ్య గంగమ్మతల్లి ఒడికి చేర్చారు. ఈనెల 15న నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం కాగా సోమవారం నాటితో తొమ్మిది రాత్రులు ముగిసాయి. అయితే ఆ తెల్లవారే నిమజ్జనం జరగాల్సి ఉండగా మంగళవారం కారణంగా దానిని బుధవారానికి వాయిదా వేసారు. గూడూరులోని సాయిబాబా మందిరంలో, పట్టణంలోని ప్రధాన రహదారిపై దుర్గా బేకరి యజమాని హరీష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహాలను బుధవారం పట్టణ సమీపంలోని పాకాలవాగులో నిమజ్జనం చేసారు. నిమజ్జన వేడుక సందర్భంగా తొలుత మండపాల వద్ద దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పట్టణంలోని ప్రధాన రహదారులపై భక్తి పాటలు, నృత్యాల మధ్య ఊరేగింపు నిర్వహించారు. ఊరేగింపు కొనసాగిన మార్గంలో భక్తులు మంగళహారతులు పట్టారు. అనంతరం పాకాల వాగులో విగ్రహాలను నిమజ్జనం చేసారు.

# కేసముద్రంలో ఓంకార్ వర్ధంతి




**కేసముద్రం, అక్టోబర్ 25, ప్రభాతవార్త**
ఎంసిపిఐయు వ్యవస్థాపక నేత, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దివంగత మద్దికాయల ఓంకార్ వర్ధంతిని కేసముద్రం మండల కేంద్రంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈమేరకు స్థానిక జ్యోతిరావు పూలే సెంటర్లో నిర్వహించిన కార్యక్రమంలో ఓంకార్‌కు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ ఈనెల 17 నుండి 31 వరకు వర్ధంతి వేడుకలు నిర్వహించాలని రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. నైజాం ముష్కరుల పాలనలో కొనసాగిన దోపిడి దౌర్జన్యాలకు వ్యతిరేకంగా, భూస్వాముల ఆగడాలకు వ్యతిరేకంగా ఓంకార్ మడమ తిప్పని పోరాటాలు చేసారన్నారు. పేదలకు భూములు పంచడంలో కీలక భూమిక పోషించారన్నారు. నర్సంపేట ఎమ్మెల్యేగా ఐదు పర్యాయాలు గెలిచి నియోజకవర్గంలో బడుగు, బలహీన వర్గాల పక్షాన నిలిచి చట్ట సభలో పోరాడాడన్నారు. బహుజనులకు రాజ్యాధికారం రావాలంటే ప్రజలకు కమ్యూనిస్టు సామాజిక శక్తుల ఐక్యతే సరైన మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటి సభ్యుడు జాటోతు బిచ్చా, ఏఐసిటియు నాయకులు సముద్రాల మల్లయ్య, నేరడ వీరస్వామి, నాగబోయిన రాజు, అశోక్, శ్రీను, సృజన పాల్గొన్నారు.

## శోభన్‌బాబుకు సివైఎస్ఎస్ మద్దతు

**కేసముద్రం, అక్టోబర్ 25, ప్రభాతవార్త**
వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మానుకోట అసెంబ్లీ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్న భూక్య శోభన్‌బాబుకు విద్యార్థి నిరుద్యోగుల మద్దతు ఉంటుందని ఛాత్ర యువ సంఘర్ష సమితి (సివైఎస్ఎస్) రాష్ట్ర అధ్యక్షుడు మాలోతు సురేష్‌బాబు అన్నారు. కేసముద్రంలో బుధవారం నిర్వహించిన విద్యార్థి నిరుద్యోగుల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. మానుకోట ఎమ్మెల్యేగా గెలవడానికి విద్యా వంతుడు, వ్యాపారవేత్త అయిన శోభన్‌బాబుకు అన్ని అర్హతలున్నాయన్నారు. ఆయన తాను స్థాపించిన ఫౌండేషన్ ద్వారా అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహించారన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించి విద్యార్థుల మన్ననలు అందుకున్నారన్నారు. ఉద్యోగాల నోటిఫికేషన్ల పేరుతో కేసిఆర్ ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేసిందన్నారు. మానుకోట నియోజకవర్గంలో అభివృద్ధి పేరుతో నిరుపేద గిరిజనులకు చెందిన భూములను గుంజుకున్నారన్నారు. నియోజక వర్గంలో విద్యా వ్యవస్థ దారుణంగా మారిందని ఆరోపించారు. గురుకులాలు, కెజిబివిలలో ఫుడ్ పాయిజన్ సంఘటనలు చోటు చేసుకున్నా మ్మెల్యే పట్టించుకోలేదన్నారు. దళిత బంధు లబ్ధిదారుల ఎంపికలో అక్రమాలు చోటు చేసుకున్నాయన్నారు. ఈ సమావేశంలో సివైఎస్ఎస్ జిల్లా అధ్యక్షుడు గుగులోతు శరత్, ఉపాధ్యక్షుడు దారావత్ హరీష్, బిర్రు శ్రావణ్, అనిల్, గణేష్, బన్నీ, సందీప్, హర్షత్ పాల్గొన్నారు.

## హరిచంద్రుతండా యూత్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సామాగ్రి పంపిణీ



**కేసముద్రం రూరల్, అక్టోబర్ 25, ప్రభాతవార్త**
మండలంలోని తౌర్యతండాలో హరిచంద్రుతండా యూత్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సామాగ్రిని పంపిణీ చేసినట్లు యూత్ అధ్యక్షుడు హరికృష్ణ, దుర్గామాత కమిటీ చైర్మన్ చైతన్యకుమార్, రవీందర్, అసోసియేషన్ అధికార ప్రతినిధి మోహన్‌లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు అబ్దుల్‌కలాం, స్వామి వివేకానంద బుక్స్, ఇంగ్లీష్ డిక్షనరీలు, పెన్నులు, పెన్సిళ్లు, ఇతర స్టడీ మెటీరియల్‌ను డోనేషన్ చేయడం జరిగిందన్నారు. తండా అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించ చాలన్నారు. ప్రతి యేడది ఇదేవిధంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తా మన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, సురేష్, బాలకృష్ణ, యాకుబ్, మహేష్, కేతన్, పవన్, సతీష్, కిరణ్, భరత్, శివాజీ, సాగర్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.




## తుదిశ్వాస వరకూ ప్రజా సమస్యలపై పోరాడుతా

### అభివృద్ధిని చూసి ఓటు వేయండి




**కొత్తగూడ అక్టోబర్ 25 ప్రభాతవార్త**
తన తల్లిదండ్రులు ప్రజా సమస్యలపై తమ తుదిశ్వాస వరకు పోరాడినట్లు తాను కూడా ప్రజల కొరకు పోరాడుతానని ములుగు అసెంబ్లీ నియోజవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో కొత్తగూడ, గంగారం మండలాలకు చెందిన లంబాడీ ప్రజలతో నిర్వహించిన సభలో ఆమె పాల్గొని మాట్లాడారు. బంజారా వాయిద్యాలతో సాంప్రదాయ నృత్యాలతో భారీర్యాలీ నిర్వహించిన అనంతరం కొనసాగిన లంబాడీల ఆత్మీయ సమ్మేళనంలో మాజీ ఎంపి సీతారానాయక్, పోరిక గోవింద్‌నాయక్, చందూలాల్ కుమారుడు ధర్మసింగ్, దేవిసింగ్‌లతో కలిసి బడే నాగజ్యోతి మాట్లాడుతూ తండాల్లో అందరికీ పక్కా గృహాలు కటించిన తర్వాతనే తాను ఇల్లు కట్టుకుంటానని అన్నారు. కేసిఆర్ ముఖ్యమంత్రి అయ్యాకే తెలంగాణ తండాలు గూడాలు గ్రామపంచాయితీలుగా మారాయని, తద్వారనే గ్రామాల ప్రజలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందారని అన్నారు. పోడు భూములకు శాశ్వత పట్టాలు ఇచ్చి వారికి రైతు బంధూ, రైతు బీమా ఇచ్చింది కేసిఆర్ అని అన్నారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే మరిన్ని పథకాలతో పాటు సాగునీరుతో కొత్తగూడ,గంగారం మండలాలలో మూడు పంటలు పడేవిధంగా పాఖాల నీరును లిఫ్టద్వారా తెప్పిస్తానని అన్నారు. అధికారం ఉంటేనే తండాలు,గూడాలు అభివృద్ధి చెందుతాయని ప్రతి పక్షంతో పాడవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో రేణ్యాతండా సర్పంచ్ రమేష్‌నాయక్, బీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి నేహ్రూనాయక్, గుండెడు సర్పంచ్ రజితరమేష్,వెరువుముందు తండా సర్పంచ్ పూలేసింగ్,రామన్నగూడెం సర్పంచ్ సుగుణకిషన్,పోగుళ్ళపల్లి సర్పంచ్ మంగమ్మకరవి, అజ్మీరా రాజన్న,సంతోష్‌నాయక్,పోగుళ్ళపల్లి మాజీ సర్పంచ్ బానోత వీరన్న, రావోజీ, నందాతో పాటు తండాల ప్రజలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు



**ఖానాపురం, అక్టోబర్ 25, ప్రభాతవార్త**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై స్వచ్ఛందంగా బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు ఖానాపురం మండల కేంద్రానికి చెందిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వంచె శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, బిల్డర్స్ అసోసియేషన్ బాధ్యులు నాగెల్లి పుల్లయ్యలు తెలిపారు. ఈ సందర్భంగా నర్సంపేట శాసన సభ్యులు పెద్ది సుదర్శన్‌రెడ్డి వీరికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, సొసైటీ వైస్ చైర్మన్ దేవినేని వేణుకృష్ణ, ఉపసర్పంచ్ మేడిద కుమార్, గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చిక అశోక్, నాయకులు మర్రి రామస్వామి, గంగారపురం రాజు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సభను విజయవంతం చేయాలి



మంత్రి సత్యవతి రాథోడ్

నెల్లికుదురు, అక్టోబర్ 25, ప్రభాతవార్త

ఈ నెల 27న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించే ముఖ్యమంత్రి సభను విజయవంతం చేయడానికి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధికంగా విచ్చేసి విజయవంతం చేయాలని మానుకోట ఎన్నికల ఇంచార్జ్, రాష్ట్ర గిరిజన శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రానికి చెందిన సర్పంచ్ బీరవెల్లి యాదగిరిరెడ్డి, ఎంపిటీసీ వెన్నాకుల వాణిశ్రీనివాస్‌ల స్వగృహాలకు మానుకోట ఎంపి మాలోతు కవిత, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేష్‌రెడ్డి, ఎమ్మెల్యే సతీమణి డాక్టర్ సీతామహాలక్ష్మితో కలిసి వెళ్ళి సభను విజయవంతం చేయాలని కోరారు. తెలంగాణలో ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఇంటింటికి చేరుతున్నాయని, ఈ క్రమంలో ప్రజలు ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రభుత్వానికి మద్దతు తెలిపి, మూడోసారి ముఖ్యమంత్రి చూడాలని, మానుకోట ఎమ్మెల్యేగా మూడోసారి బానోతు శంకర్‌నాయక్ గెలిపించు కోవడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. పార్టీ నేతలు అందరు సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి సభను విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కుఫెడ్ డైరెక్టర్ మర్రి రంగారావు, జడ్పిటీసి మేఘపోతుల శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిపి ఎర్రబెల్లి మాధవినవీన్‌రావు, మండల పార్టీ అధ్యక్షులు వరుపాటి వెంకట్‌రెడ్డి, ఎర్రబెల్లిగూడెం పిఏసిఎస్ చైర్మెన్ దేవేందర్‌రావు, మండల పార్టీ వర్కింగ్ అధ్యక్షులు యాసం రమేష్, ఏఎంసీ వైస్ చైర్మెన్ విజయ్‌యాదవ్, ఎంపిటీసీ, సర్పంచ్ ఫోరం అధ్యక్షులు బత్తిని అనీల్‌గౌడ్, బానోతు బీముడు, ఆర్ఎస్ఎస్ మండల కన్వీనర్ కాసం వెంకటేశ్వర్‌రెడ్డి, నాయకులు పొనుగోటి రామరావు, గొట్టిముక్కుల ప్రభాకర్‌రెడ్డి, ఆకుతోట సంతోష్, ఎండి రహిమాన్, బిక్కు నాయక్, ముత్యం వెంకన్న, ఆకుల జగ్గయ్య, సుధాకర్, క్రాంతిలతోపాటు పలువురు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలుకు సర్వం సిద్ధం

### కేంద్రాల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు.. జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : వానాకాలం 2023-24 సీజన్లో ధాన్యం కొనుగోలుకు సర్వం సిద్ధంగా ఉందని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై తీసుకోవాల్సి న చర్యల గురించి అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్‌తో కలిసి సంబంధిత సిబ్బందికి శిక్షణ తరగతుల కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా కలెక్టర్ శివలింగయ్య మాట్లాడుతూ వానాకాలం 2023-24 సీజన్లో వ్యవసాయ శాఖ అంచనా ప్రకారం జిల్లాలో 2లక్షల 30వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు సిద్ధంగా ఉందని, వ్యవసాయశాఖ అధికారులు ధాన్యం నాణ్యత ప్రమాణాలు పరిశీలించిన పిదప రైతులకు టోకెన్లు ఇవ్వడం జరుగుతుందని, దాని ప్రకారమే కొనుగోళ్ల నిర్వహించాలని, గన్నీసంచులు అందుబాటులో ఉంచుకోవాలని, అనువైన ప్రదేశాన్ని కొనుగోలు కేంద్రాలకు ఎంపిక చేసుకోవాలని, కొనుగోలు కేంద్రంలో మౌళిక వసతులు టాయిలెట్స్, తాగునీరు, విద్యుత్ కావాల్సి న ఐరిష్, ఎలక్ట్రానిక్‌యంత్రాలు తదితర సౌకర్యాలు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకవచ్చే సమయంలో నిబంధనల ప్రకారం మ్యాచ్చర్ చూసి తీసుకరావాలని రైతులను కోరారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు రైతుల ఓపిఎంఎస్ విధానంలో వెంటనే నమోదు చేయాలని, తద్వారా త్వరగా రైతులకు డబ్బులు చెల్లింపులుజరుగుతాయని సంబంధిత అధికారులకు సూచించారు. ధాన్యం కేంద్రాల నిర్వహణలో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని, కొనుగోళ్లలో ఏదైనా నిర్లక్ష్యంగా వ్యవహరించినా వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. వ్యవసాయ, పౌరసరఫరాలు, ఐకేపీ, మార్కెటింగ్ సంబంధిత శాఖలు క్షేత్రస్థాయిలో కేంద్రాల ఏర్పాటు పర్యవేక్షించాలని ఆదేశించారు. కొనుగోలు చేసే ధాన్యాన్ని తరలించడానికి హమాలీలు, లారీలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి కలెక్టరేట్‌లో ప్రత్యేక కంట్రోల్‌రూమ్‌లో హెల్ప్‌లైన్ నెంబర్‌ను 6303928718 ఏర్పాటు చేయడం జరిగిందని, నిత్యం సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు. ధాన్యం కొనుగోలు తరలింపులో ఏదైనా సమస్యలు ఉన్నా ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఒకటి రెండు రోజుల్లో ప్రారంభించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో మొగులప్ప, డీఎస్‌వో రోజారాణి, డీఎం ప్రసాద్, డీఎంవో నరేందర్‌రెడ్డి, ఏపీడీ నూరుద్దీన్, రైస్‌మిల్లర్లు, మహిళా సంఘాల ప్రతినిధులు, డీపీఎంలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రచారంలో ముందున్న బీజేపీ

### సిఎం సభకు జనసమీకరణలో బీఆర్ఎస్.. కన్పించని కాంగ్రెస్ ప్రచారం

ప్రభాతవార్త ప్రతినిధి, మహబూబాబాద్ : మహబూబాబాద్ నియోజకవర్గంలో బీజేపీ తన ప్రచారం ముమ్మరం చెయ్యడమే గాక ఇప్పటికే రెండు సార్లు ఇంటింటిప్రచారం చేశారు .బీజేపీ తమ అభ్యర్థులను ప్రకటించకముందే హుస్సేన్ నాయక్ గత రెండు నెలలుగా ప్రచారం ఉధృతం చేశారు. తన పేరునే పార్టీ ప్రకటిస్తుందని ముందుగానే సమాచారం ఉండటంతో నియోజక వర్గంలో ప్రతి ఇంటికిపోయి తాను స్థానికుడినని ఇతరులు స్థానికేతరులని అందుకే ఒకసారి అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని మోడి పాలనను చూసి ఓట్లువెయ్యాలని కోరుతూ ప్రచారంలో ముందు ఉన్నాడు. ఇక బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని ప్రకటించ ముందు నియోజక వర్గంలో అసమ్మతి బలంగానే ఉండటమేగాక ప్రస్తుత ఎమ్మెల్యే శంకర్‌నాయక్ వద్దుఅయన స్థానంలో కొత్తవారికి అవకాశం ఇవ్వాని అసమ్మతి నేతలు ఆందోళనలు చేసినా అదిష్టానం మాత్రం శంకర్‌నాయక్‌నేపార్టీ అభ్యర్థిగా ప్రకటించడంతో అసమ్మతి ఒకటిరెండు రోజులు గళం విప్పినా తర్వాత ఎక్కడా వ్యతిరేక ఆందోళనలు చెయ్యలేదు. శంకర్‌నాయక్ గ్రామాలల్లో సమావేశాలు ఏర్పాటు చేసి గెలుపుకోసం అందరం కలిసి పనిచేసి కెసిఆర్‌ను మూడోసారి సిఎం చెయ్యాలని అందుకు సమిష్టికృషితో పనిచేసి గెలిపించాలని కోరాడు. ఈ నెల 27న సిఎం సభ మానుకోటలో ఉండటంతో ఈ సభకు లక్షమంది తరలించాలనే లక్ష్యంతో అన్ని మండలస్థాయి సమావేశాలు ఏర్పాటు చేసి ఏ గ్రామం నుండి ఎంతమందిని తరలించాలో అనేదానిపై చర్చించి అమేరకు వర్క్ విభన చేశారు. ప్రధానంగా ఎక్కువ స్థాయిలో మానుకోట పట్టణం నుండే తరలించే విధంగా వార్డులవారిగా సంఖ్యను కెటాయించారు .ఈ జన సమీకరణకు మంత్రి సత్యవతి, యంపి కవిత, ఎమ్మెల్యే అదేవిదంగా అభ్యర్థి కూడా అయిన శంకర్ నాయక్‌లు ఈ జనసమీరణలో నిమగ్నమైనారు. ఈ సభతోనే ఎన్నికల ఊపు అందుకోనుంది. కాంగ్రెస్‌పార్టీకి ఈ నియోజకవర్గం బలమైన కేంద్రం గట్టిపట్టుఉన్న ప్రాంతం కాని అభ్యర్థులను ప్రకటించలో ఎప్పుడు అలస్యం కావడంతో ప్రచారంలో వెనకబడే ఉంటమే గాక ప్రతి ఓటరును కలవడం సాధ్యంకాక అంచులవరకు వచ్చిఓటమి చెందుతున్నది. ఇప్పటికే ప్రచారంలో బీజేపీ ,బీఆర్ఎస్‌లు ముందువరుసలో ఉండటమేగాక అసమ్మతి నేతలను బుజ్జగించి దారికిలోకి తెచ్చుకుంటు న్నారు. కాని 40రోజులే ఎన్నికల ప్రచారంకు సమయం ఉన్నా, ఇంకా అభ్యర్థిని ప్రకటించు కోలేని స్థితిలో కాంగ్రెస్ ఉంది. సీటుఎవ్వరి వస్తుందో అనేది తెలియక అశావాహులు ప్రచార రథాలను సిద్ధం చేసుకుని ఉన్నా, ప్రచారం మాత్రం చేపట్టడం లేదు. ఎందుకంటే కాంగ్రెస్‌లో ఏదైనా జరగవచ్చు ఇతనికే వస్తుందిలే అనుకుంటే మరొకరిని ప్రకటించే అవకాశ ఉంటుంది ఇది చరిత్ర అందుకే అశావాహులు ఎలాంటి ప్రచారం చెయ్యకపోవడం తో కాంగ్రెస్ ప్రచారం కన్పించడంలేదు. బీఆర్ఎస్ బీజేపీలు తమ అభ్యర్థులను ప్రకటించి ప్రచారంలో ముందు వరుసలో ఉండగా ఇంకా అభ్యర్థిఎవ్వరో తెలియక కాంగ్రెస్ కార్యకర్తలు అయ్యోమయ్యంగా ఉండటమే గాక ప్రత్యర్థులు ప్రచారంలో దూసుకుపోతుంటే కాంగ్రెస్ కార్యకర్త లు మాత్రం ఇండ్లవద్దనే ఉంటూ అభ్యర్థికోసం ఎదురుచూస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అభ్యర్థులను ప్రకటించే విషయంలో నామినేషనకు వారంరోజులుముందు ప్రకటించడంవల్ల ప్రచారం లో వెనకబడి పోవటంతోనష్టం జరుగుతుందని 2018లో కూడా వారంముందే అభ్యర్థిని ప్రకటించిన విషయంను కాంగ్రెస్ నేతలు గుర్తుచేస్తూ, అలాంటి విదానంకు స్వస్తిచెప్పి వెంటనే ప్రకటిస్తే ప్రచారంకు చేసుకోచ్చు. దీంతో గెలుపుకు అవకాశం ఉంటుందనే అభిప్రాయం వ్యక్తమవుతున్నప్పటికి ఇంకా అభ్యర్థి ఎవ్వరో తెలియని కారణంగానే కాంగ్రెస్ ప్రచారం కన్పించడంలేదు.

# పోలింగ్ విధులకు సిబ్బంది నియామకాన్ని వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ శశాంక



మహబూబాబాద్, అక్టోబర్25, ప్రభాతవార్త

ఎన్నికల పోలింగ్ విధులకు సిబ్బంది నియామక ప్రక్రియను వేగవంతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అధనపు కలెక్టర్ డేవిడ్‌తో కలసి మాట్లాడుతూ.. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా ఎన్నికల మానవ వనరుల నోడల్ అధికారులు ఇప్పటికే అన్నిశాఖలకు ఉద్యోగ, ఉపాధ్యాయుల వివరాలు ఇవ్వాల్సిందిగా ప్రత్యేకంగా రూపొందించిన నమూనా పత్రం జారీ చేయగా అన్ని విభాగాలలో సమాచార సేకరణ ప్రక్రియతో కూడిన నివేదికను జిల్లా కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.

రెండు నియోజకవర్గాల్లో 539పోలింగ్ కంద్రాలకు గాను 2156మంది సిబ్బంది అవసరమని అంచనా కావున రెండు నియోజకవర్గాల్లో ఏర్పాటు చేయనున్న పోలింగ్ కేంద్రాలకు తగ్గట్టుగా ఎన్నికల సిబ్బందిని సమకూర్చుకోవడానికి ఒక్కో పోలింగ్ కేంద్రానికి ఒక పివో, ఏపివో, ఇరువురు పోలింగ్ క్లర్కులు విధులు నిర్వహించే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా చీఫ్ ప్లానింగ్ అధికారి, నోడల్ అధికారి సుబ్బారావు, ట్రైనింగ్ నోడల్ అధికారి సూర్యనారాయణ, ఎలక్షన్ సూపరింటెండెంట్ పవన్, ఎలక్షన్ డిటిలు, ఎన్.ఐ.సి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలి

### జిల్లా ఎస్పి సంగ్రామ్‌సింగ్‌జి పాటిల్



మహబూబాబాద్, అక్టోబర్25, ప్రభాతవార్త

మహబూబాబాద్ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా ఎస్పి సంగ్రామ్‌సింగ్‌జి పాటిల్ అన్నారు. బుధవారం స్థానిక రూరల్ పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలను, పెండింగ్ కేసుల కార్డులను పరిశీలించారు. అనంతరం ఎస్పి మాట్లాడుతూ.. పోలీస్‌స్టేషన్‌లో నమోదైన గ్రేవ్, నాన్ గ్రేవ్ సిడిఫైల్స్‌లో ఉన్న ప్లాన్ ఆఫ్ యాక్షన్, క్వాలిటి ఇన్వెస్టిగేషన్ గురించి సూచనలు చేశారు. సిసిటిఎన్ఎస్ ప్రాజెక్టులో నమోదు చేస్తున్న ఎఫ్ఐఆర్, సిడిఆర్, పార్ట్‌వన్, పార్ట్‌టు, డిమాండ్ డైరీవ చార్జిషీట్, ఇంట్రాగేషన్ రిపోర్టులను ఆన్‌లైన్‌లో పరిశీలించారు. డయల్100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని సమస్యను పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోకార్ నిరంతరం గస్తి నిర్వహించాలన్నారు.

పాతనేరస్థులపై నిఘా పెంచి రాత్రివేళల్లో పెట్రోలింగ్ పెంచి దొంగతనాలు జరుగకుండా చూడాలన్నారు. గ్రామస్థాయిలో ప్రజలతో సత్సంబంధాలు కలిగియుండి తరుచూ గ్రామాలను సందర్శిస్తూ అక్కడ వారి సమస్యలను తెలుసుకుంటూ వారి మౌళిక అవసరాలు పోలీస్‌శాఖ నుండి చేయాల్సిన సహాయంపై అధికారులకు సమాచారం అందజేస్తూ సమాచార సేకరణ చేయాలని తెలిపారు. ప్రజా పిర్యాదులో ఎటువంటి జాప్యం జరుగకుండా తక్షణమే స్పందించాలని అన్నారు. ఈ తనిఖీల్లో డిఎస్పి సత్యనారాయణ, రూరల్ సిఐ రమేష్, ఎస్సై రాంచరణ్, సిబ్బంది ఉన్నారు.